నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 13-7-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 277 పేజీలు:6 వెల: రూ.1/-

నిండుకుండలా హుస్సేన్ సాగర్..

హైదరాబాద్, జులై 12:పచ్చటి చెట్ల మధ్య వరద ఉప్పొంగుతుంటే.. అది పక్కా ఏదో అడవిలో ప్రవహిస్తున్న ఓ నది అని ఊహించుకోక తప్పదు.. దిగువన రెండు, మూడు పాయలుగా.. పాల నురగల్లా వరద పొంగుతుంటే.. అది పక్కా ఏదో ఒక జలపాతం అని అనుకోక తప్పదు.. కానీ అది జలపాతం కాదు.. కానీ అలాంటి జలపాత అందాలు.. మన భాగ్యనగరంలోనే ఆవిష్కృతం అయ్యాయి.. అది కూడా రాజధాని హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్న హుస్సేన్ సాగర్ వద్ద.. ఇక సాగర్ అందాలను అటు ప్రేమికులు, ఇటు పర్యాటకులు ఆస్వాదిస్తున్నారు.

గత ఐదారు రోజుల నుంచి హైదరాబాద్ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తోన్న సంగతి తెలిసిందే. దీంతో గతంలో ఎన్నడూ లేని విధంగా హుస్సేన్ సాగర్‌కు పూర్తిస్థాయి నీటిమట్టం కంటే అధికంగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో నగరం నడిబొడ్డున ఉన్న హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. ఎగువ నుంచి ప్రమాదకర స్థాయిలో వరద పోటెత్తడంతో హుస్సేన్ సాగర్ పూర్తిగా నిండిపోయింది. సాగర్ ప్రస్తుతం నీటిమట్టం 513.41 అడుగులు కాగా, పూర్తిస్థాయి నీటిమట్టం 514.75 అడుగులు. హుస్సేన్ సాగర్ పూర్తిగా నిండిపోవడంతో.. దిగువ ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.హైదరాబాద్ జంట జలాశయాలు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు కూడా వరద పోటెత్తింది. ఈ రెండు ప్రాజెక్టుల నుంచి 894 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసిన సంగతి తెలిసిందే. గత ఐదారు రోజుల నుంచి కురుస్తోన్న భారీ వర్షాలకు అన్ని ప్రాజెక్టులకు నీటితో కళకళలాడుతున్నాయి.

నగర వాసులకు జీహెచ్ఎంసీ హెచ్చరిక..

రాబోయే 12 గంటలు అప్రమత్తంగా ఉండాలి

హైదరాబాద్, జులై 12:నగరంలో రానున్న 12 గంటల పాటు బలమైన ఈదురుగాలులతో మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని జీహెచ్ఎంసీ హెచ్చరించింది. ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు గాలులు కొనసాగుతాయని వెల్లడించింది. భారీ తీవ్రతతో వీచే గాలులకు చెట్లు విరిగిపడే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రజలతో పాటు అధికారులు సైతం అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

ప్రజలు అత్యవసర సమయాల్లో అవసరమైతేనే బయటకు రావాలని, లేదంటే ఇంట్లోనే ఉండాలని విజ్ఞప్తి చేసింది. గాలులకు చెట్లు విరిగిపడే అవకాశం ఉన్నందున వర్షం కురిస్తే ఎవరూ చెట్ల కింద ఉండొద్దని చెప్పింది. అత్యవసర సమయాల్లో డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని ఈవీడీఎం తెలిపింది. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదుర్కొనేందుకు బృందాలను సిద్ధం చేసినట్లు పేర్కొంది. గత ఐదు రోజులుగా నగరంలో వర్షాలు కురుస్తున్నాయి. వర్షానికి నగర వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరద.. 33 గేట్ల ఎత్తివేత



మంచిర్యాల, జులై 12: ఎగువ కురుస్తున్న వర్షాలకు ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. ఎగువతో పాటు గోదావరి నదీ పరీవాహక ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతుండడంతో వరద వచ్చి చేరుతున్నది. దీంతో అధికారులు ప్రాజెక్ట్ 33 గేట్లు ఎత్తి 4,15,338 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. కాగా, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

శ్రీరాంసాగర్ 20గేట్ల ఎత్తివేత గోదావరిలో భారీగా ప్రవాహం

హైదరాబాద్, జులై 12: శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతున్నది. ఎగువతో పాటు గోదావరి నదీ పరీవాహక ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతుండడంతో వరద వచ్చి చేరుతున్నది. దీంతో అధికారులు 20 గేట్ల ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రస్తుతం జలాశయానికి ప్రస్తుతం డ్యామ్‌కు 45,950 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. ప్రాజెక్టు నుంచి 89,540 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

జలాశయంలో ప్రస్తుతం 1087.60 అడుగుల మేర నీరుండగా.. పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు. ప్రాజెక్టు గరిష్ఠ నీటి నిల్వసామర్థ్యం 90.30 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 70 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. మరో వైపు భద్రాచలం వద్ద నిలకడగా గోదావరి ప్రవాహం కొనసాగుతున్నది. ఇవాళ ఉదయం 6 గంటలకు 53.40 అడుగుల వద్ద నీరు ప్రవహిస్తుండగా.. మూడో ప్రమాదహెచ్చరిక కొనసాగుతున్నది. ప్రస్తుతం నదిలో 14,45,047 క్యూసెక్కుల ప్రవాహం ఉన్నది.

సీజనల్ వ్యాధులతో జాగ్రత్త : డీహెచ్ శ్రీనివాసరావు

హైదరాబాద్, జులై 12: వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు ప్రజలకు సూచించారు. కార్యాలయంలో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. గతవారం రోజులుగా రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇప్పుడు సీజనల్ వ్యాధులతో పోరాడాలన్నారు. బ్యాక్టీరియా, వైరస్‌తో సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని, పాముకాట్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో ఇప్పటి వరకు 1,184 డెంగీ కేసులు నమోదయ్యాయన్నారు.

హైదరాబాద్‌లో 516, మిగితా కేసులు కరీంనగర్‌తో పాటు పలు జిల్లాల్లో నమోదయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో మలేరియా కేసులు కూడా నమోదవుతున్నాయని డీహెచ్ తెలిపారు. భద్రాద్రిలో 115, మలుగులో 113, భూపాలపల్లిలో నాలుగు, ఆసిఫాబాద్‌లో మూడు, నల్లగొండలో ఐదు కేసులు నమోదయ్యాయని చెప్పారు. మే నెలలో మూడు చికున్ గున్యా కేసులు రికార్డయ్యాయన్నారు. ఈ నెలలో ఆరువేల విరేచనాల కేసులు నమోదయ్యాయని, ఈ ఏడాది టైఫాయిడ్ కేసులు సైతం ఎక్కువగానే నమోదవుతున్నాయన్నారు.

ప్రజలు 'ఫ్రై డే ? డ్రై డే' కార్యక్రమం చేపట్టాలన్నారు. ప్రజలు సరైన ఆహారం, మంచినీరు తీసుకోవాలి, ఆహారం వేడిగా ఉండేలా చేసుకోవాలని.. అదే సమయంలో గోరువెచ్చటి నీటిని తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. జలుబు, జ్వరం, విరేచనాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. పానీపూరి, బయటి ఫుడ్ తినేటప్పుడు శుభ్రంగా ఉన్నాయా? లేదా? అని చూసుకోవాలన్నారు. చిన్న నొప్పులే కదా అని తేలిగ్గా తీసుకుని ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దని సూచించారు.

జ్వరం వచ్చినప్పుడు తప్పనిసరిగా టెస్టులు చేయించుకోవాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వ్యాధుల టెస్ట్ కిట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.

ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు వృథా చేసుకోకుండా.. దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకుని అన్ని ప్రభుత్వ దవాఖానాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు.

సీజనల్ వ్యాధుల నేపథ్యంలో గర్భిణులు వారం ముందే ఆసుపత్రుల్లో చేరి వైద్యం తీసుకోవాలన్నారు. బాలింతలు, చంటిపిల్లలు, వృద్ధుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

జలుబు, జ్వరం ఉంటే ఇంట్లోనే ఐసోలేషన్‌లో ఉంచాలన్నారు. ప్రజలు తప్పనిసరిగా మాస్క్ ధరించాలని కోరారు. సీఎం కేసీఆర్ మార్గదర్శనంలో వైద్యారోగ్యశాఖ మంత్రి, వైద్యారోగ్యశాఖ సిరిసిల్ల, ములుగు జిల్లాల్లో హెల్త్ ప్రొఫైల్ పైలెట్ కార్యక్రమం పూర్తయ్యిందన్నారు. ప్రస్తుతం డేటాను పరిశీలిస్తున్నామన్నారు. కొద్ది రోజుల్లోనే ఇందుకు సంబంధించిన పూర్తి కార్యాచరణ సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే వారికి హెల్త్‌కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసే విషయంపై సీఎం నిర్ణయం తీసుకుంటారని వివరించారు.

అధిక వర్షాలపై అధికారులతో - మంత్రి జగదీష్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్, జులై 12:అధిక వర్షాలు కురుస్తోన్న నేపథ్యంలో మంత్రి జగదీష్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని 1071 చెరువులకు తాజాగా కురుస్తున్న వర్షాలకు 359 చెరువులు అలుగు పోస్తున్నాయని ఆయన వివరించారు. మిగిలిన 712 చెరువులకు వరద నీరు చేరి ఇప్పుడిప్పుడే అలుగు పొసే స్థేజికి చేరుకున్నాయన్నారు.గడిచిన మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా జోరుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మంగళవారం మంత్రి జగదీష్ రెడ్డి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో జిల్లా అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాలు మొదలైన రోజు నుండే సూర్యాపేట జిల్లా కేంద్రంలో మకాం వేసిన మంత్రి జగదీష్ రెడ్డి పెరుగుతున్న వర్షాలకు అనుగుణంగా మూడు జిల్లాల అధికారులతో ఎప్పటికప్పుడు ఫోన్ లో మానిటరింగ్ చేస్తున్న విషయం విదితమే. ఇదే క్రమంలో రాష్ట్ర వాతావరణ శాఖ సూర్యాపేట,నల్లగొండ,తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలో హై ఎలర్ట్ ప్రకటించడంతో పాటు సోమవారం రాత్రి పొద్ద పోయాక స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి జగదీష్ రెడ్డి తో మాట్లాడి పరిస్థితులు తెలుసుకున్న విషయం తెలిసిందే.

ఈ క్రమంలోనే మంగళవారం ఉదయం నల్లగొండ, భోనగిరి యాదాద్రి జిల్లాల అధికారులతో ఫోన్ లో పరిస్థితులు అడిగి తెలుసుకున్న మంత్రి జగదీష్ రెడ్డి .. హై ఎలర్ట్ అని భావిస్తున్న సూర్యాపేట జిల్లా అధికారులతో పరిస్థితులను సమీక్షించారు. ప్రజలను ఎప్పటికప్పుడు ఎలర్ట్ చేస్తూనే అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు.క్షేత్రస్థాయిలో సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. అన్నింటికి మించి జోరుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అంటూ రోగాలు ప్రభలకుండా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు.అదే సమయంలో రీస్క్యూ టీంలతో విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండేలా ఆయన అధికారులను ఆదేశించారు.మూసికి వరద ఉధృతం అయిన నేపద్యంలో పంట కాలువలకు నీటిని విడుదల చేయాలని మంత్రి జగదీష్ రెడ్డి అధికారులను ఆదేశించారు.నీటి విడుదల నేపద్యంలో మూసి పరీవాహక ప్రాంతాన్ని అప్రమత్తం చెయ్యాలని అధికారులకు ఆయన సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, ఎస్ పి రాజేంద్రప్రసాద్ లతో పాటు నీటిపారుదల, పంచాయతీ రాజ్,రోడ్లు,భవనాలు,వ్యవసాయ శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో మరో అతిపెద్ద కంపెనీ.. ప్రారంభించిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్, జులై 12:హైదరాబాద్‌లో ఎక్స్ పీరియన్ గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ఇవ్వాల (మంగళవారం) ప్రారంభించారు. ఎక్స్ పీరియన్ చీఫ్ పీపుల్ ఆఫీసర్ జాకీ సిమండ్స్, ఎక్స్ పీరియన్ ఇండియా కంట్రీ మేనేజర్ నీరజ్ ధావన్, ఇతర గ్లోబల్ లీడర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎక్స్‌పీరియన్ అనేది ప్రపంచంలోని ప్రముఖ ప్రపంచ సమాచార సేవల సంస్థ. దాని క్లయింట్‌లకు డేటా, విశ్లేషణాత్మక సాధనాలను అందిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 44 దేశాల్లో ఎక్స్ పీరియన్ బలమైన ఉనికిని కలిగి ఉంది. కాగా, మంత్రి ఐఖీ సారధ్యంలో మరో పెద్ద సంస్థ హైదరాబాద్?కి రావడం సంతోషంగా ఉందని పలువురు వ్యాపారవేత్తలు అభినందిస్తున్నారు. తెలంగాణలోని ఉపాధి సమస్యను పరిష్కరించడానికి, ప్రపంచవ్యాప్తంగా సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో ఎ, పరిశ్రమలను ఎలా స్థాపించాలన్న విషయమై మంత్రి కేటీఆర్? నిరంతరం ఆలోచిస్తారని, అందుకే ఎన్నో పెద్ద పెద్ద కంపెనీలు హైదరాబాద్? బాట పడుతున్నాయని టెకీలు కొనియాడుతున్నారు.

ఏపీలో మూడు రాజధానులపై హైకోర్టులో విచారణ- ఆగస్టు 23కి వాయిదా

అమరావతి, జులై 12: ఏపీలో మూడు రాజధానుల ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై తాజాగా హైకోర్టులో విచారణ జరిగింది. ఇప్పటివరకు రాజధాని అమరావతిలో పనుల పురోగతిపై ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. పనులు ఎలా జరుగుతున్నాయని అడిగి తెలుసుకుంది. దీనిపై ప్రభుత్వ న్యాయవాది స్టేటస్ రిపోర్టును సమర్పించారు. దీన్ని పరిశీలించిన ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం పిటిషనర్ ను కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఆగస్టు 23కి వాయిదా వేసింది. అమరావతిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అభివృద్ధి జరగడం లేదని.. ప్రభుత్వం కోర్టు ధిక్కారానికి పాల్పడుతోందంటూ పలువురు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు దీంతో ఆ పిటిషన్లు జూలై 12న విచారణకు వచ్చాయి.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా సారథ్యంలో న్యాయమూర్తి జస్టిస్ సోమయాజులు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్లతో కూడిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం ఈ పిటీషన్లను విచారించింది. రాజధాని పనుల పురోగతి నిర్మాణ పనులపై ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికను అందజేయాలంటూ గతంలోనే హైకోర్టు ప్రభుత్వానికి సూచించింది.ప్రభుత్వం తాజాగా సమర్పించిన నివేదికతో పాటు ప్రతివాదుల తరపు నుంచి అందిన పిటీషన్లపై వాదనలను హైకోర్టు వినింది. ప్రభుత్వం సమర్పించిన స్టేటస్ రిపోర్టుపై కౌంటర్ దాఖలు చేయడానికి గడువు కావాలంటూ పిటీషనర్ల తరపు న్యాయవాది విజ్ఞప్తి చేశారు. దీనిపై ధర్మాసనం సానుకూలంగా స్పందించింది. కౌంటర్ దాఖలు చేయడానికి గడువు ఇచ్చింది. రాజధానిలో పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీపై నిర్ణయం ప్రకటించాలని అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ కోర్టును కోరారు. ఆ ఫైల్ వద్ద తమ వద్దే ఉందని.. పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని హైకోర్టు వెల్లడించింది. ఎల్పీఎస్ లే అవుట్లలో పనులు ఆలస్యం కావడంతో తమకు పరిహారం చెల్లించాలన్న పిటిషన్పై నిర్ణయం తీసుకోవాలని రైతుల తరపు న్యాయవాది ఉన్నం మురళీధర్ కోరారు. పిటిషన్ను పరిశీలిస్తామని ధర్మాసనం వెల్లడించింది.

ముంబైలో భారీ వర్షాలు.. రెడ్ అలర్ట్ జారీ..

హైదరాబాద్, జులై 12:భారీ వర్షాల దాటికి మహారాష్ట్రలోని పలు జిల్లాల్లో నదులు, డ్యాంలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. జనజీవనం అస్తవ్యస్తమైంది. అలాగే ఆర్థిక రాజధాని అయిన ముంబైలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నగరం అతలాకుతలమైంది. ఈరోజుతో పాటు రేపు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశముందని హెచ్చరించింది. ఈ వర్షాల కారణంగా వాతావరణ శాఖ నగరంలో రెడ్ అలర్ట్ జారీ చేసింది.

పెద్దపల్లి జిల్లాలో భారీ వర్షాలు.. వరద నీటిలో చిక్కుకున్న కారు

కరీంనగర్ , జులై 12: (నేటినిజం ప్రతినిధి): నాలుగు రోజులుగా పెద్దపెల్లి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు పొంగిపోతున్నాయి. వరద నీరు రాజీవ్ రహదాతో పాటు ఇతర రహదారులపై నుండి ప్రవహించడంతో వాహన రాకపోకలకు అంతరాయం కలుగుతుంది.

మంగళవారం రాళ్లు కాల్వ శ్రీరాంపూర్ మండలం ఇదిలాపూర్, జాఫర్ ఖాన్ పేట మధ్యలో రోడ్డుపై నుండి భారీగా వరద నీరు వెళ్తున్న సమయంలో కారు మధ్యలోకి వెళ్లి వరద నీటిలో చిక్కుకుంది. సమాచారం అందుకున్న కాల్వ శ్రీరాంపూర్ ఎస్ఐ రాజవర్ధన్ స్తానికుల సహాయంతో కారును ఏలాంటి హాని జరగలేదు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని పోలీస్ అధికారులు విన్నవిస్తున్నారు.

వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలి

-మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి

రాజన్న సిరిసిల్ల, జులై 12 (నేటినిజం ప్రతినిధి): వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి అన్నారు. 10వ వార్డ్ లో కౌన్సిలర్ సిరిగిరి చందు, కమిషనర్ లతో కలిసి వార్డ్ లో పర్యటించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ కాలంలో వ్యాధులు తొందరగా వ్యాప్తి చేసే ప్రమాదం ఉన్నందున కుండీలలో నీటిని నిలువ ఉంచొద్దని అన్నారు. నీరు నిల్వ ఉండడం వల్ల లార్వా ఎక్కువ అభివృద్ధి చెంది దోమల వ్యాప్తి అధికంగా ఉంటుందని, దీని వల్ల ప్రజలు రోగాల బారిన పడతారని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాల దృశ్య రోడ్లపై నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు వార్డు అధికారి వాటర్ సప్లై, మున్సిపల్ శానిటేషన్ సిబ్బందిచే ఎప్పటికప్పుడు నీరుని తొలగించాలని అన్నారు. వర్షం వల్ల రోడ్డుపై నిలిచిన నీళ్లను మున్సిపల్ వాటర్ సప్లై, శానిటేషన్ సిబ్బందిచే పూర్తిగా తొలగించడం జరిగిందని వారన్నారు. పట్టణ ప్రజలు కూడా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజల సహకారం ఉంటేనే పట్టణాన్ని మరింత పరిశుభ్రంగా ఉంచడానికి వీలవుతుందని అన్నారు. మున్సిపల్ సిబ్బంది ఆర్పీలు ప్రతి ఇంటింటికి తిరిగి పారిశుద్ధంపై అవగాహన కల్పిస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్యామ్ సుందర్ రావు, వార్డ్ అధికారి మురళి, వార్డ్ వాటర్ సప్లై సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సాహిత్యం

ఆహ్వానం

సంగీతం

శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్
శ్రీ త్యాగరాయ గానసభ
సంయుక్త ఆధ్వర్యంలో

ప్రముఖ రచయిత
శ్రీ శ్రీష్టి శేషగిరి గారు
రచించిన



నేను కాలాన్ని

కవితా సంపుటి
ఆవిష్కరణ మహోత్సవం

తేది : 16-07-2022 శనివారం సా॥ 6-00 గం॥లకు
వేదిక : శ్రీ త్యాగరాయ గానసభ, కళాసుబ్బారావు కళావేదిక, హైదరాబాద్

ముఖ్య అతిథి : డా॥ కె.వి.రమణాచారి గారు
తెలంగాణా ప్రభుత్వ సలహాదారు

సభాధ్యక్షులు : శ్రీ బైస దేవదాసు గారు
సంపాదకులు, నేటినిజం దినపత్రిక

విశిష్ట అతిథి : శ్రీ కళా వి.ఎస్. జనార్దనమూర్తి గారు
అధ్యక్షులు, శ్రీ త్యాగరాయ గానసభ

ఆత్మీయ అతిథి : శ్రీ పాత్తూరి సుబ్బారావు గారు
సంపాదకులు, సాహితీ కిరణం

పుస్తక పరిచయం : డా॥ లలితవాణి గారు, ప్రముఖ విద్వాంసుత

శ్రీమతి కళా శారద, కార్యదర్శి, శ్రీ త్యాగరాయ గానసభ
బండారుపల్లి రామచందర్ రావు, అధ్యక్షులు, మానస ఆర్ట్స్
కోకా భవాని, కన్వీనర్, మానస ఆర్ట్స్
రఘుశ్రీ, కార్యదర్శి, మానస ఆర్ట్స్, 9247108893

చరిత్రలో నేటినిజం

కం॥ ఇంకని యెూచనలతో-పం
క్తంకాళుగా వెలగెడి సజ్జలందో
పంకజనటనుని పుట్టుకో
అంకిత జిలపుస్ పలుదు నాత్మీయుని ఖిన్ !!

(జులై 13 ఫుట్‌బాల్ అంకితజాదవ్ జననం..)

-రాధశ్రీ
సెల్: 9494481210

ఓ బహువ్యాధి లక్షణంగా పేదరికం

75 ఏండ్ల స్వతంత్ర భారతం అమృతోత్సవాలు ఘనం నిర్వహించుకుంటున్న వేళ పేదరిక సమస్య ప్రభుత్వాలను అనాదిగా వెక్కిరిస్తూనే ఉన్నది. కరోనా మహమ్మారి కల్లోలంతో ఆదాయ మార్గాలు మూతపడడం, నిరుద్యోగం పెరగడం, అసమానతల అగాధాలు ఏర్పడడంతో పేదరిక ఊబిలోకి అభాగ్యులు అనేకం పడిపోయారు. నేటి ఆధునిక డిజిటల్ యుగంలో కూడా పేదరికం ఓ బహువ్యాధి లక్షణంగా (పావర్టీ సిండ్రోమ్) మారడంతో ఈ విష వలయంలో చిక్కిన పేదలు ఆకలి చావుల అంచున నిస్సహాయంగా నిలబడి ఉండడం అత్యంత విషాదకరమే కాదు దేశానికి, దేశవాసులకు అవమానకరం కూడా.

భారత్‌లో పేదరికం:

ప్రపంచవ్యాప్తంగా 2022లో 25 కోట్ల ప్రజలు పేదరికంలోకి నెట్టబడ్డారని తెలుస్తున్నది. వరల్డ్ పావర్టీ క్లాక్ - 2021 ప్రకారం భారత్‌లో 8.68 కోట్ల జనులు పేదరికంతో సతమతం అవుతున్నట్లు తెలుస్తున్నది. ఇండియాలో పేదరికం 12.3 శాతం తగ్గిందని ప్రపంచ బ్యాంకు తెలపడం కొంత ఊర్లను ఇస్తున్నది. 2011లో పేదరిక శాతం 22.5 ఉండగా, 2019లో 10.2 శాతానికి పడిపోవడం గమనించారు. గ్రామీణ భారతంలో కూడా పేదరికం గణనీయంగా తగ్గడం మరింత ఉపశమనానికి కారణం అవుతున్నది. 2011లో గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం 26.3 శాతం ఉండగా, 2019లో 11.6 శాతానికి తగ్గడం శుభ పరిణామమనే చెప్పాలి. కరోనాకు పూర్వం కడు పేదరికంలో (ఎక్స్‌ట్రీమ్ పావర్టీ) 1 శాతం దేశ ప్రజలు మగ్గుతున్నారని కూడా గణాంకాలు తెలుపుతున్నాయి.

పేదరిక దుష్ప్రభావం:

ఏ దేశ ప్రగతికైనా అవరోధంగా పేదరికం నిలుస్తుంది. దేశాభివృద్ధికి విఘాతం పేదరికమే. పేదరికం లేని దేశం స్వర్గతుల్యం. పేదరికం ఓ ఆర్థిక సమస్య మాత్రమే కాదు. పేదరికంతో దేశ ఆయుర్దాయం, విద్య, జీవన ప్రమాణాలు, లింగ సమానత్వం, అసమానతలు, ఆరోగ్యం లాంటి పలు ముఖ్య అంశాలు నేరుగా సంబంధాన్ని కలిగి ఉంటాయని తెలుసుకోవాలి. పేదరిక నిర్మూలన లక్ష్యంగా భారత రాజ్యాంగంలో 'చట్టం ముందు అందరూ సమానం, జీవన భద్రత, వెట్టిచాకిరీ నిషేధం, ప్రజాసంక్షేమం, కనీస అవసరాలు పొందే హక్కు' లాంటి పలు అంశాలను పొందుపరిచినా గత 75 ఏండ్లలో ఆశించిన ఫలితాలను పొందలేకపోయాం.

పేదరిక నిర్మూలన మార్గాలు:

దారిద్ర్య రేఖ దిగువన నరకం అనుభవిస్తున్న పేదలను పైకి లాగడానికి ప్రభుత్వాలు నిర్దిష్ట ప్రణాళికలు రచించడం, పవిత్ర భావనతో అమలు పరచడం సత్వరమే జరగాలి. పేదరిక నిర్మూలనకు ఆర్థిక ప్రగతి పథకాలు, మౌళిక వనరుల కల్పన, మానవ వనరుల అభివృద్ధి, పటిష్ట ప్రజాపంపిణి వ్యవస్థల కల్పన, వ్యవసాయ రంగ ఉపాధులు, వ్యవసాయేతర ఉపాధులు, పని కల్పన, ఉద్యోగాల కల్పన మె?దలగు పలు రంగాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. శ్రామిక వర్గాలకు ఉపాధి కల్పించగల ప్రాజెక్టులను చేపట్టడం, దేశ పెట్టుబడులతో పేదల చేతులకు పని కల్పించడం విధిగా జరగాలి. పేదరిక నిర్మూలనకు ఆహార భద్రతతో పాటు పటిష్ట ప్రజాపంపిణీ వ్యవస్థలు నిరంతరం చురుకుగా, క్రియాశీలంగా పని చేయాలి. సుస్థిర జీవనోపాధులు, మౌళిక సామాజిక సేవల కల్పన, సామాజిక ఆర్థిక భద్రతలకు ప్రాధాన్యం ఇవ్వాలి. స్వల్పకాలిక పథకాలతో పాటు దీర్ఘకాలిక చర్యలు తీసుకున్నపుడే పేదరికం లేని భారతం సిద్ధిస్తుందని మరువరాదు. పేదరిక నిర్మూలనలో జనాభా నియంత్రణ, ప్రాంతీయ అసమానతల తొలగింపు, కనీస అవసరాల కల్పన, ఉన్నత విద్యావ్యాప్తి, నైపుణ్య వికాస కార్యక్రమాలు లాంటివి కొనసాగాలి.

పేదరిక నిర్మూలనలో వ్యవసాయరంగం:

పేదరికానికి దేశ వ్యవసాయాభివృద్ధికి విలోమ సంబంధం ఉంటుంది. వ్యవసాయరంగం అభివృద్ధి పెరిగితే పేదరికం నేరుగా తగ్గుతుంది. 1960ల్లో పంజాబ్, హర్యానాల్లో జరిగిన హరిత విప్లవంతో అక్కడ పేదరికం చాలా తగ్గడం చూసాం. అనంతరం వ్యవసాయరంగంలో యాంత్రీకరణ పెరగడంతో ఉద్యోగ ఉపాధులు ప్రభావితం కావడం గత అనుభవంగా గమనించాం. దేశ ఆర్థికాభివృద్ధికి 'లైఫ్‌లైన్'గా వ్యవసాయరంగం నిలుస్తున్నది. చిన్న సన్నకారు రైతులకు ఉపశమనం కలించేలా వ్యవసాయానికి ప్రభుత్వాలు చేయూతను ఇవ్వాల్సి కనీస బాధ్యత ఉన్నది. కరువుకాటకాలు, నీటి ఎద్దడి ప్రాంతాలు, వర్షాధార వ్యవసాయాలకు ప్రాణవాయువును అందించడం కొనసాగాలి. మౌళిక వనరుల కల్పన రంగాలు పేదరికాన్ని తగ్గించేవిగా ఉండాలి. వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలుగా పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, ఫౌల్ట్రీ, గొర్లు మేకల పోషణ వృత్తి, రవాణా, చిరు వ్యాపారాలు, హస్తకళలు, వ్యవసాయ ఆధార ఉపాధులకు పెద్ద పీట వేయాలి.

సంక్షేమ, సుస్థిర సమగ్రాభివృద్ధి సమ్మిళిత సేవలు:

ఉచిత పథకాలు స్వల్పకాలిక ఫలితాలను ఇస్తాయని గమనిస్తూ దీర్ఘకాలిక ఉద్యోగ ఉపాధులపై అధిక దృష్టిని కేంద్రీకరించాలి. 'చేపల్ని ఉచితంగా ఇవ్వడం కాదు చేపలు పట్టే నైపుణ్యాన్ని నేర్పుదాం' అనే సూత్రాన్ని అమలు చేసినపుడే ఇంటింటా సౌభాగ్యం వెల్లివిరుస్తుంది. ఓటు బ్యాంకు సంక్షేమ ఉచిత మంత్ర నిర్ణయాలను క్రమంగా తగ్గించుకుంటూ, దీర్ఘకాలిక సుస్థిరాభివృద్ధి దిశగా తమ కాళ్ల మీద తామే నిలబడేలా పేదలకు గౌరవప్రదమైన ఉద్యోగ ఉపాధులను కల్పించడం కనీస కర్తవ్యంగా ప్రభుత్వాలు దిశ నిర్దేశనం చేయాలి.

పేదలు ఓటు వేసే యంత్రాలు కాదని, గౌరవంగా సమాజంలో తల ఎత్తుకొని సగర్వంగా జీవించే పౌరులని గుర్తుంచుకుందాం. బహుముఖీ పథకాల రచనతో పాటు వాటిని పటిష్టంగా అమలు చేసినపుడు మాత్రమే పేదరికం భూతం పారిపోతుందని, దారిద్ర్య రేఖ దిగువన ఉన్న అభాగ్యులకు చేయి అందించి మానవీయ కోణంతో ప్రపంచ పేదలను బయటకు లాగుదాం. ఆకలి చావులు లేని సౌభాగ్య ప్రపంచాన్ని నిర్మించుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

సంగారెడ్డి జిల్లా ప్రత్యేక అధికారిగా విచ్చేసిన ఐఏఎస్ రోనాల్డ్ రోస్ గారికి పూలమొక్కతో స్వాగతం పలికుతున్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

-ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి మరియు జిల్లా ప్రత్యేక అధికారి రోనాల్డ్ రోస్ .

సంగారెడ్డి, జూలై 12 (నేటి నిజం ప్రతినిధి) భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా అధికారులు అప్రమత్తంగా ఉండి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి మరియు జిల్లా ప్రత్యేక అధికారి రోనాల్డ్ రోస్ జిల్లా అధికారులకు సూచించారు.

భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం జిల్లా ప్రత్యేక అధికారిగా నియమించిన ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి రోనాల్డ్ రాస్ సోమవారం జిల్లాకు విచ్చేసి జిల్లా కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. అధిక వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఆయా శాఖల ముందస్తు ప్రణాళిక, కంట్రోల్ రూం ఏర్పాటు, వర్షపాత వివరాలు, పంటలు, ఆస్తి నష్టం తదితర విషయాలపై ఆరా తీశారు.

జిల్లాలో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు అందరిని అప్రమత్తం చేశామని, ఎక్కడ ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టామని, ఇప్పటివరకు పంటలు ఏవీ దెబ్బతినలేదని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నట్లు, ఆయా శాఖల అధికారులు అప్రమత్త మై పరిస్థితులను పర్యవేక్షిస్తు తగిన చర్యలు తీసుకుంటున్నారని, కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ శరత్ ప్రత్యేక అధికారికి వివరించారు. అదేవిధంగా పోలీస్ రెవెన్యూ శాఖల అధికారులందరూ జిల్లాలో ఎలాంటి సంఘటనలు జరక్కుండా సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో వెళ్తున్నామని వివరించారు.

ఈ సందర్భంగా రోనాల్డ్ రాన్ మాట్లాడుతూ రానున్న రెండు మూడు రోజుల పాటు వర్ష ప్రభావం ఉన్నందున ఆర్ అండ్ బి, ఎలక్ట్రిసిటీ, నీటిపారుదల, పోలీస్, రెవిన్యూ, పంచాయతీరాజ్ ,మున్సిపల్ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

మిషన్ కాకతీయలో కవర్ అయిన చెరువుల వివరాలను, సింగూర్ ఇన్ ఫ్లో వివరాలను నీటిపారుదల శాఖ ఎస్ ఈ ని అడిగారు. నీటిపారుదల శాఖ ఇంజనీర్లతో మరోసారి బండ్ వాక్ చేయించాలని ఎస్ ఈ కి సూచించారు. రానున్న మూడు రోజులు డ్యామ్ల వద్దకు ఎవరిని అనుమతించవద్దని స్పష్టం చేశారు.

అన్ని ఫిర్యాదులు కలెక్టరేట్కు అందేలా ప్రస్తుతం ఉన్న కంట్రోల్ రూమ్ను ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ గా ఏర్పాటు చేయాలన్నారు. 24 గంటలు 3 షిఫ్ట్ లలో ఆయా శాఖల సిబ్బంది ఫిర్యాదులను స్వీకరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని అత్యవసర పరిస్థితుల్లో ఎం.ఎల్.ఎస్. పాయింట్ నుండి వెంటనే స్టాక్ పంపేలా ఏర్పాట్లు చేసుకోవాలని సివిల్ సప్లై డి ఎం కు సూచించారు.

అత్యవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి అవసరమైన భవనాలను గుర్తించాలని, ఆ మేరకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని రెవిన్యూ డివిజనల్ అధికారులకు సూచించారు.

విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, లైన్మెన్ లతో సహా అందరూ క్షేత్రస్థాయిలో ఉండాలని తెలిపారు.

గ్రామపంచాయతీ లలో పారిశుద్ధ్య నిర్వహణ బాగుండాలని, త్రాగునీరు క్లోరినేటింగ్ చేయించాలని, ప్రతి గ్రామపంచాయతీలో దోమల నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారికి సూచించారు.

ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల వద్ద అవసరమైన మందులు అందుబాటులో ఉండాలని డి ఎం అండ్ హెచ్ ఓ కు సూచించారు.

రెండు మూడు రోజులపాటు గొర్రెల కాపరులు గొర్రెలను బయటకు తీసుకు వెళ్లకుండా సూచించాలని పశుసంవర్ధక శాఖ అధికారికి, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు సూచించాలని మత్స్యశాఖ అధికారికి తెలిపారు.

పడిపోయేలా ఉన్న భవనాలను పాఠశాలలను, వసతిగృహాలను, రెసిడెన్షియల్ భవనాలను గుర్తించి, తగిన చర్యలు చేపట్టాలని ఆయా అధికారులకు ఆదేశించారు. అంగన్వాడి పిల్లలకు వారి ఇంటి వద్దకు తీసుకువెళ్ళి ఆహారం అందించాలని సంబంధిత అధికారికి చెప్పారు.

జిహెచ్ఎంసి పరిధిలోని డివిజన్ లలో వాటర్ నిలిచితే తోడి వేయడానికి మోటార్ల సిద్ధం చేసుకోవాలని, యాక్షన్ ప్లాన్ తో అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, ఎస్పీ రమణ కుమార్, అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, డిఆర్ఓ రాధికారమణి, నీటిపారుదల, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్యశాఖ, ఎలక్ట్రిసిటీ, విద్య, పశుసంవర్ధక, మత్స్య, వ్యవసాయ తదితర శాఖల అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు, వరదలపై మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సమీక్ష-అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచన

నిర్మల్,జులై 12 నిర్మల్ జిల్లాలో భారీ వర్షాల కారణంగా కలిగిన నష్టాలపై మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి.. జిల్లా అధికారులతో కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. వరదల వల్ల ముంపుకు గురైన ప్రాంతాల పరిస్థితిని, పంట నష్టం, పునరావాస ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

వ్యవసాయ, ఆర్అండ్ బి, విద్యుత్ శాఖ, పంచాయితీ రాజ్, రెవెన్యూ శాఖల పరిధిలో జరిగిన నష్టం వివరాలు తెలుసుకున్నారు. ఆయా శాఖల పరిధిలో జరిగిన నష్టం వివరాలు, అంచనాలతో ప్రాథమిక నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలతో తలెత్తిన పరిస్థితి, ప్రస్తుతం తీసుకున్న పునరావాస చర్యలు, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు కొనసాగే సూచనలు ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలోని జలాశయాల్లో ప్రస్తుత పరిస్థితిపై ఆరా తీశారు. ప్రాజెక్ట్ లలోకి వచ్చి చేరుతున్న వరదను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఇన్ ఫ్లోను బట్టి నీటిని బయటకు వదిలేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

అధైర్య పడకండి అండగా ఉంటా.. ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

వరంగల్, జులై 12: అధైర్య పడకండి.. మీకు అండగా నేనున్నానంటూ ఏఐసీసీ జాతీయ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు భరోసా కల్పించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం శంకరంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన నిర్వాసితుల పునరావాస కేంద్రాన్ని ఈరోజు ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సందర్శించారు. నిర్వాసితులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. జోరుగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పర్యటించారు.

ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. నిర్వాసితులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను, నిర్వాసితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భారీ వరదల వల్ల నీట మునిగిన నివాసాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట సర్పంచ్ అశోక్ కుమార్, అధికారులు ఉన్నారు.

అనకాపల్లి జిల్లాలో బెంగాల్ టైగర్ సంచారం..

అమరావతి, జులై 12: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనకాపల్లి జిల్లాలో బెంగాల్ టైగర్ సంచరించింది. చోడవరం మండలం గంధవరంలో గేదెపై పులి దాడి చేసింది. బెంగాల్ టైగర్ సంచరిస్తున్నట్లు గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు సమాచారమిచ్చారు. పులి సంచరిస్తుండడంతో ఆయా గ్రామాల ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

బెంగళూరు, హైదరాబాద్‌లోని రెండు స్థిరాస్తి గ్రూపులపై ఆదాయపు పన్ను శాఖ సోదాలు

న్యూఢిల్లీ, జులై 12: బెంగుళూరు, హైదరాబాద్‌లోని రెండు ప్రముఖ రియల్ ఎస్టేట్ గ్రూపులపై ఆదాయపు పన్ను శాఖ సోదాలు మరియు జప్తు కార్యకలాపాలను నిర్వహించింది, వాణిజ్య/నివాస స్థలాల నిర్మాణం/అమ్మకం/ అద్దె మరియు విద్యా, ఆతిథ్య సేవల వ్యాపారంలో గ్రూపు నిమగ్నమై ఉంది. బెంగుళూరు, హైదరాబాద్ మరియు చెన్నైలో ఉన్న 40 కి పైగా ప్రాంగణాలలో ఐటీ శాఖ సోదాలు జరిగాయి. సోదాల సందర్భంగా పలు నేరారోపణ పత్రాలు, డిజిటల్ ఆధారాలు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సాక్ష్యాల ప్రాథమిక విశ్లేషణలో భూ యజమానులు బెంగళూరుకు చెందిన డెవలపర్‌తో జాయింట్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ (జేడీఏ) కుదుర్చుకున్నట్టుగా తేలింది.

వివిధ ప్రాజెక్టుల అభివృద్ధి కోసం డెవలపర్‌కు ఇచ్చిన భూమికి బదులు వారు డెవలపర్ నుండి సూపర్ బిల్ట్-అప్ ఏరియాను పొందారు. అయితే, ప్రాజెక్ట్‌ల పూర్తి ధ్రువీకరణ పత్రాలు పొందినప్పటికీ, లావాదేవీ ద్వారా వచ్చిన మూలధన లాభాలను ప్రకటించడంలో భూ యజమానులు విఫలమయ్యారు. ఇలా వెల్లడించని మూలధన లాభాల మొత్తం రూ. రూ. 400 కోట్ల కంటే ఎక్కువగా అంచనావేయడమైంది. స్వాధీనం చేసుకున్న పత్రాల ప్రాథమిక విశ్లేషణలో కూడా

ఈ గ్రూపులు రియల్ ఎస్టేట్ రంగంలో యూనిట్ల విక్రయం ద్వారా రూ. 90 కోట్ల మేర గుర్తించదగిన ఆదాయాన్ని తక్కువ చేసి చూపినట్టుగా తేలింది. ఇంకా, రెండు గ్రూపులు నిర్మాణ మరియు అభివృద్ధి వ్యాపారంలో ఖర్చుల ద్రవ్యోల్బణం ద్వారా రూ. 28 కోట్ల మేర పన్ను-ఎగవేతలు చేసినట్టుగా తేలింది. బోగస్ కొనుగోళ్లను క్లెయిమ్ చేయడం నిర్మాణ సామగ్రి కోసం ఓవర్ ఇన్‌వాయిస్‌కు సృష్టించడం వంటి చేసినట్టుగా తేలింది.

వడ్డీతో కూడిన రుణం తీసుకున్న నిధులను రెండు గ్రూపులకు చెందిన ప్రధాన సంస్థలు వ్యాపారేతర ప్రయోజనాల కోసం సంబంధిత సంస్థలు/పార్టీలకు మళ్లించినట్లు కూడా ఆదాయపు పన్ను శాఖ చేసిన సోదాలలో కనుగొనబడింది. గ్రూప్ కంపెనీల మధ్య అడ్వాన్స్‌లు/రుణాలతో కూడిన లావాదేవీల దాఖలాలు కూడా కనుగొనబడ్డాయి, ఇవి డిమ్డ్ డివిడెండ్ పాత్రను కలిగి ఉంటాయి.

ఆదాయంగా పన్ను విధించబడతాయి. ఈ సోదాలలోపి చర్యలో కవర్ చేయబడిన ట్రస్ట్ విషయంలో, ట్రస్ట్ పేర్కొన్న అనుమతించదగిన సమయ పరిమితిలోపు సేకరించిన రూ. 40 రిజిస్టర్డ్ ట్రస్ట్ డీడ్ లక్ష్యాల మేరకు ప్రకారం సొమ్మును వ్యయం చేయలేదని తేలింది. ఈ సోదాల్లో ఇప్పటి వరకు రూ. 3.50 కోట్ల నగదు, రూ. 18.50 కోట్ల బంగారు, వెండి, నగలు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణలు కొనసాగుతోంది.

నగదు పురస్కారాలు.. ప్రయోజనాలు సులభంగా పొందడానికి క్రీడాకారులు.. శిక్షకులకు సాయపడే ఆన్‌లైన్ పోర్టల్

న్యూఢిల్లీ, జులై 12: డిజిటల్ భారతం కార్యక్రమం ద్వారా భారత పౌరులకు సాధికారత కల్పన కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో 'సెంటర్ ఫర్ స్కీమ్స్ ఆఫ్ స్పోర్ట్స్' విభాగం ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభించింది. క్రీడాకారులు, శిక్షకులు నగదు పురస్కారాలతోపాటు తమకు లభించే ఇతర ప్రయోజనాల కోసం దరఖాస్తు చేయడాన్ని ఇది సులభం, పారదర్శకంగా మార్చింది.

అర్హులైన ఆటగాళ్లు, క్రీడాకారులు తమ దరఖాస్తులను సంబంధిత క్రీడా సమాఖ్యల ద్వారా పంపిన తర్వాత ఫలితం కోసం ఇకపై ఎదురుచూడాల్సిన అవసరం ఉండదు. ఈ మేరకు వారు తమ అర్హతలకు అనుగుణంగా "టఎబిఎజీబ-బజూనీతీబిబ.ణనీల.తిని" వెబ్ పోర్టల్ ద్వారా నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. నిర్దిష్ట క్రీడా పోటీలు ముగిసిన చివరి తేదీ నుంచి 6 నెలల్లోగా క్రీడాకారులు నగదు అవార్డు పథకాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ దరఖాస్తుల ప్రగతిని ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఎప్పటికప్పుడు పరిశీలించుకోవడం కూడా సులభమే.

క్రీడా మంత్రిత్వ శాఖ పరిధిలోని తి.అంతర్జాతీయ క్రీడా పోటీలలో పతక విజేతలు-వారి శిక్షకుల కోసం నగదు పురస్కారాల పథకం తితి. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జాతీయ క్రీడాకారుల సంక్షేమ పథకం తితితి.ప్రతిభావంతులైన క్రీడాకారులకు పెన్షన్ పథకం ద్వారా ప్రయోజనం పొందడానికి దరఖాస్తులను ఈ పోర్టల్ ద్వారా పూరించవచ్చు. మరోవైపు డెఫ్లింక్స్ (బధిర ఒలింపిక్స్) క్రీడాకారులకూ పెన్షన్ ప్రయోజనాలను ప్రభుత్వం వర్తింపజేసింది.

దరఖాస్తుల పరిశీలన-పరిష్కార సమయం తగ్గింపు దిశగా మూడు పథకాలలోనూ తనిఖీ ప్రక్రియ చాలావరకూ సడలించబడింది. కాగా, మునుపటి విధానం కింద క్రీడా సమాఖ్యల ద్వారా అందిన దరఖాస్తుల పరిశీలన, ఆమోదానికి కొన్ని సందర్భాల్లో 1-2 సంవత్సరాల వరకూ సమయం పట్టేది.

ఈ పరిస్థితిని తప్పిస్తూ తెచ్చిన తాజా విధానం విప్లవాత్మకమైనదని కేంద్ర యువజన వ్యవహారాలు-క్రీడాశాఖల మంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రశంసించారు. ఇది పారదర్శకత, జవాబుదారీతనం పెంపునకు దోహదం చేస్తుందన్నారు. ఈ కొత్త పోర్టల్ డీబీటీ-ఎంఐఎస్‌లతో అనుసంధానమైనందున క్రీడాకారుల బ్యాంకు ఖాతాలకు నేరుగా నిధుల బదిలీకి ఇది వీలు కల్పిస్తుంది. తద్వారా భారత ప్రభుత్వ ప్రత్యక్ష ప్రయోజన బదిలీ కార్యక్రమ లక్ష్యాలు నెరవేరుతాయి.

సిఇఒగా పరమేశ్వరన్ అయ్యర్‌ను స్వాగతించిన నీతి ఆయోగ్

న్యూఢిల్లీ, జులై 12: నీతి ఆయోగ్ సిఇఒగా శ్రీ పరమేశ్వరన్ అయ్యర్‌ను ఆహ్వానించిన నీతి ఆయోగ్.

జలం, పారిశుద్ధ్య రంగంలో 25 ఏళ్ళ అనుభవంతో, సురక్షిత పారిశుద్ధ్యాన్ని 550 మిలియన్ల మంది ప్రజలకు విజయవంతంగా అందుబాటులోకి తెచ్చిన భారత ప్రభుత్వ 20 బిలియన్ల ప్రతిష్ఠాత్మక స్వచ్ఛ భారత్ మిషన్ అమలుకు అయ్యర్ నేతృత్వం వహించారు.

ఈసారి నీతి ఆయోగ్ సిఇఒగా దేశానికి సేవ చేసే అద్భుతమైన అవకాశం లభించడం గౌరవప్రదంగా భావిస్తున్నాను. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశ పరివర్తన దిశగా పని చేసేందుకు మరొక అవకాశాన్ని కల్పించినందుకు మనసు లోతుల నుంచి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అయ్యర్ అన్నారు.

ఉత్తర్ ప్రదేశ్ కేడర్‌కు చెందిన అయ్యర్ 1981వ బ్యాచ్ ఐఎఎస్ అధికారిగా అటు ప్రభుత్వ, ఇటు ప్రైవేటు రంగాలలో పని చేశారు. కేంద్ర తాగు నీరు, పారిశుద్ధ్య మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా న్యూఢిల్లీలో 2016-20 మధ్య కాలంలో ఉన్నారు.

"ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" లో భాగంగా పంజాబ్ విద్యార్థుల విశాఖ పట్నం సందర్శన విజయవంతం

న్యూఢిల్లీ, జులై 12: "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ " ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా విశాఖపట్నం సందర్శనకు వచ్చిన పంజాబ్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీకి చెందిన 52 మంది విద్యార్థుల బృందం పర్యటనను విజయవంతంగా ముగించుకుని తన స్వంత రాష్ట్రానికి తిరుగు ప్రయాణమైంది. స్టూడెంట్స్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంలో భాగంగా తొలుత జూలై 5న విశాఖపట్నం లోని లెండి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కి చేరుకున్న ఈ బృందం, 5 రోజుల పాటు విశాఖపట్నంతో పాటు, సమీప పరిసర ప్రాంతాలను సందర్శించింది.

విద్యా మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న ఈ స్టూడెంట్ ఎక్స్చేంజ్ కార్యక్రమలక్ష్యం యువతలో జాతీయ భావాల్ని పెంపొందించడం. ఈ పర్యటనలో పంజాబ్ రాష్ట్రానికి చెందిన విద్యార్థులు ఉత్తర ఆంధ్ర ప్రాంతంలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం లను సందర్శించడం ద్వారా ఆయా ప్రాంతాల సాంప్రదాయాలు, భాషలు, మాండలికాలు, హస్తకళలు మరియు కళారూపాలు పై అవగాహన పెంపొందించుకున్నారు. విశాఖ పట్నంలో ఉన్న వివిధ పరిశ్రమలు, ప్రభుత్వ రంగ సంస్థలను సందర్శించి వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు.

ప్రముఖ పర్యాటక ప్రదేశాలను సందర్శించి ఆయా ప్రాంతాల్లోని అనేక స్థానిక వంటకాలను రుచి చూశారు.

ఈ సందర్భంగా పర్యటనకు విచ్చేసిన యువ విద్యార్థులను ఉద్దేశించి అఖిల భారత విద్యా మండలి చైర్మన్ అనిల్ సహస్రబుద్ధి మాట్లాడుతూ భారతదేశపు గొప్ప సాంస్కృతిక వారసత్వం గురించి, సాంప్రదాయ విలువల గురించి విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. భారతదేశపు నిజమైన స్ఫూర్తిని అర్థం చేసుకోవడంలో విద్యార్థుల ఈ 05 రోజుల సందర్శన లో ఫలవంతమైనట్లు తాను భావిస్తున్నానన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంజాబ్ విద్యార్థులకు ఆతిథ్యం ఇవ్వడానికి తమ సంస్థను ఎంపిక చేసుకున్నందుకు ఆల్ ఇండియా బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ కు లెండి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ వి.వి. రామారెడ్డి, వైస్ ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ హరిబాబు తమ్మినేని కృతజ్ఞతలు తెలిపారు. నేషనల్ ఎడ్యుకేషన్ జాయింట్ కమిషనర్ శ్రీమతి నీతా, లెఫ్టినెంట్ కమల్, అమర్జీత్, మీనాక్షి వర్మ ఈ కార్యక్రంలో పాల్గొన్నారు.

Ministry of Culture
Government of India
Azadi Ka Amrit Mahotsav

సాహిత్య అకాదెమి
మరియు
మిత్రసాహితి, విశాఖపట్నం
సంయుక్తంగా నిర్వహిస్తున్న
రాచకొండ విశ్వనాథశాస్త్రి శతజయంతి
ఒకరోజు సదస్సుకు సాహితీప్రియులందరికీ ఆహ్వానం
అదివారం, 24 జులై 2022
వేదిక: విశాఖ పబ్లిక్ లైబ్రరీ, ద్వారకా నగర్, విశాఖపట్నం
కార్యక్రమం
ప్రారంభ సమావేశం : ఉదయం 10 గంటలకు
స్వాగతం : ఎస్.పి. మహాలింగేశ్వర్, ప్రాంతీయ

ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల అవగాహనతో అప్రమత్తంగా ఉండండి

–ప్రభుత్వ వైద్యులు ఏండి అనిల్ కుమార్

ఖమ్మం, జులై 12: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లాలో సీజనల్ వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో మధిర లో కూడా వర్షాలు, వరదల కారణంగా వ్యాధులు పెరిగే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు ప్రభుత్వ వైద్యులు ఎండి అనిల్ కుమార్ సూచించారు. వరద నీటిలో ఎక్కువగా తిరగొద్దు. దీంతో చర్మ వ్యాధులు వచ్చే చాన్స్ ఉంది. ఎక్కువగా వర్షంలో తడిస్తే జలుబు, జ్వరం బారిన పడతారు. ఇవే సీజనల్ జ్వరాలకు దారి తీస్తాయి. ఏ మాత్రం లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గర లో ఉన్న పీహెచ్ లో చూయించుకోండి అని తగు జాగ్రత్తలు తెలిపారు.

రసాయన శాస్త్రవేత్త మరియు స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య ప్రఫుల్ల చంద్ర రే చేసిన సేవలపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సులు

న్యూఢిల్లీ, జులై 12: డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ, యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ మరియు విజ్ఞాన భారతి (విభ)తో కలిసి సాంస్కృతిక మంత్రిత్వ శాఖ యూనివర్సిటీలోని కెమిస్ట్రీ విభాగంలో 'రసాయన శాస్త్రవేత్త మరియు స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య ప్రఫుల్ల చంద్ర రే సేవలు' అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన సన్నాహక సదస్సును ఢిల్లీలో నిర్వహించింది.

కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని ఢిల్లీ యూనివర్సిటీ కాలేజీల డీన్ ప్రొఫెసర్ బలరామ్ పాణి ప్రారంభించారు. కెమిస్ట్రీ విభాగాధిపతి ప్రొఫెసర్ అశోక్ ప్రసాద్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి ఆచార్య ప్రఫుల్ల చంద్ర రే యొక్క శాస్త్రీయ సహకారాన్ని జాబితా చేశారు. డాక్టర్ అరవింద్ రానడే, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,ఐఎన్ఎస్ మరియు సెక్రటరీ విజ్ఞాన భారతి (విభ) ఆచార్య ప్రఫుల్ల చంద్ర రే యొక్క సామాజిక సహకారాన్ని ప్రేక్షకులకు వివరించారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ నేపథ్యంలో 2022 ఆగస్టు 2-3 తేదీల్లో ఆచార్య ప్రఫుల్ల చంద్ర రే 161వ జయంతి సందర్భంగా ఈ సమావేశం జరుగుతుంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ తన శతాబ్ది సంవత్సరాన్ని ఢిల్లీ విశ్వవిద్యాలయంతో పాటు జరుపుకుంటుంది మరియు విజ్ఞాన భారతి (విభ) ఇంద్రప్రస్థ విజ్ఞాన భారతి, న్యూఢిల్లీ మరియు భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించబోతోంది.

ఆచార్య ప్రఫుల్ల చంద్ర రే 161 వ జయంతి సందర్భంగా రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు యొక్క లక్ష్యాలు..సమాజంలో ఆచార్య ప్రఫుల్ల చంద్ర రే యొక్క వారసత్వం మరియు సహకారాన్ని విస్తరింపజేయడం మరియు దాని ప్రాముఖ్యతతో పాటు సాధారణ అవగాహన మరియు నేపథ్యాన్ని పెంచడం. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ 80ల నాటి సాంప్రదాయ భావన నుండి ఎస్‌డీజీ4తో సహా 21వ శతాబ్దపు విద్య ఆకాంక్షాత్మక లక్ష్యాలకు అనుగుణంగా భారతదేశ సంప్రదాయాలు మరియు విలువ వ్యవస్థలను నిర్మించడం ద్వారా విద్యా వ్యవస్థను అప్‌డేట్ చేయడం నముచితమే. దీనికి సంబంధించిన వివరాలు లిలిలి.జూఇతీజీఎ.తినిలో అందుబాటులో ఉన్నాయి.

ఈ సందర్భంగా విజ్ఞాన భారతి సెక్రటరీ శ్రీ ప్రవీణ్ రాందాస్ మాట్లాడుతూ..విభ మరియు కాన్ఫరెన్స్ లక్ష్యం గురించి స్థూలంగా వివరించారు. కాన్ఫరెన్స్ సందర్భంగా నిర్వహించాల్సిన విభిన్న కార్యక్రమాల గురించి ప్రొఫెసర్ రాజీవ్ సింగ్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రొఫెసర్ బి. కె. సింగ్ కాన్ఫరెన్స్ వెబ్‌సైట్ నావిగేషన్ మరియు వర్క్‌ఫ్లోను ప్రేక్షకులకు పరిచయం చేశారు. రెండు రోజుల కాన్ఫరెన్స్‌ను ప్రోత్సహించడానికి మరియు ప్రచారం కల్పించడానికి చేపట్టిన "రసాయన శాస్త్రవేత్తగా ఆచార్య ప్రఫుల్ల చంద్ర రే సేవలు"పై పోటీ మరియు ప్రదర్శన కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహించబడుతుంది.

ఏపీలో జనసేన 'హ్యాష్‌గుడ్‌మార్నింగ్ సీఎం సార్' క్యాంపెయిన్

అమరావతి, జులై 12: ఆంధ్రప్రదేశ్‌లో 'హ్యాష్‌గుడ్‌మార్నింగ్ సీఎంసార్' క్యాంపెయిన్‌ను జనసేన చేపట్టింది. ఈ హ్యాష్‌ట్యాగ్‌తో ప్రజా సమస్యలను తీసుకుని ప్రజల్లోకి వెళ్లేందుకు జనసేన సిద్ధమైంది. మరీ ముఖ్యంగా రాష్ట్రంలోని రోడ్ల దుస్థితిపై ఆందోళనలకు జనసేన ఈ కార్యక్రమాన్ని ఎంచుకున్నది.

ఇటీవలి కాలంలో జనసేన విన్నూత్న కార్యక్రమాలను చేపడుతున్నది. కౌలు రైతులకు భరోసా కార్యక్రమాన్ని చేపట్టారు. నాలుగు ఆదివారాల పాటు ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు జనవాణి చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో జనసేనాని పవన్ కల్యాణ్ స్వయంగా పాల్గొంటున్నారు. తాజాగా 'హ్యాష్‌గుడ్‌మార్నింగ్ సీఎంసార్' అనే హ్యాష్ ట్యాగ్‌తో డిజిటల్ క్యాంపెయిన్ కార్యక్రమానికి రూపకల్పన చేశారు. రాష్ట్రంలోని రహదారుల దుస్థితిపై ఈ కార్యక్రమాన్ని ఈ నెల 15,16,17 తేదీల్లో చేపట్టనున్నారు. ఈ విషయాన్ని తెనాలిలో నిర్వహించిన మీడియా సమావేశంలో జనసేన సీనియర్ నేత నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

రాష్ట్రంలో రహదారులకు కనీస మరమ్మతులు చేపట్టడం లేదని, గాఢ నిద్రలో ఉన్న ముఖ్యమంత్రిని నిద్ర లేపడానికే 'హ్యాష్‌గుడ్ మార్నింగ్ సీఎం సార్' కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. డిజిటల్ క్యాంపెయిన్ లో స్వయంగా పవన్ కల్యాణ్ పాల్గొంటారని చెప్పారు. రోడ్ల దుస్థితిపై ఫొటోలను, వీడియోలను అప్ లోడ్ చేయనున్నారు. పెట్రోల్ పైన రూ.750 కోట్ల మేర రోడ్ సెస్ వసూలు చేస్తూ కూడా రహదారులను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం దృష్టికి రోడ్ల దుస్థితిని తీసుకొచ్చేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

జిల్లాలో భారీ వర్షాలు వరదలపై మంత్రి సత్యవతి రాథోడ్ స్పెషల్ ఫోకస్....

మహబూబాబాద్, జులై 12 (నేటినిజం ప్రతినిధి): జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలపై మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన,స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మంత్రి శ్ సత్యవతి రాథోడ్ అన్ని శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు .

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ప్రాణ, ఆస్తి, పంట నష్టం జరగకుండా అధికారులు అప్రమ త్తంగా ఉండాలని ఆదేశించిన మంత్రి.

అన్ని శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలి.

శిథిలావస్థ ఇళ్లలో ఉన్న వారిని పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు.

రోడ్ల మీద నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ప్రభుత్వం ముందస్తు చర్యలతో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు.

ప్రసవ మహిళలను మరియు కిడ్నీ పేషెంట్లను జిల్లా కేంద్రంలోని ఆసుపత్రులకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అధికారులందరం అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపడతాం.

లోతట్టు ప్రాంతంల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

ప్రజలు వాగులు, వంకలు, నీటి ప్రవాహాన్ని దాటే ప్రయత్నం చేయవద్దు.

చేపల వేట కోసం విద్యుత్ వినియోగిస్తే కఠిన చర్యలు చేపడతాం.

జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాలోని అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వర్ష ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి అని చెరువులు కుంటలు నిండిపో యాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 1622 చెరువుల గాను 1400 చెరువులు పూర్తిగా నిండి పోయాయి.214 చెరువులు మత్తడలు పోస్తున్నాయని మంత్రి తెలిపారు. జిల్లాలోని మున్నేరు, ఆకేరు, పాలేరు,వట్టివాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

ఎక్కడ ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగలేదని మంత్రి స్పష్టం చేశారు.ప్రజలు వాగులు, వంకలు, నీటి ప్రవాహాన్ని దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు.

విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, షార్ట్ సర్క్యూట్ లు, ప్రమాద స్థాయిలో ఉన్న వైర్ లలో విద్యుత్ సరఫరా నిలిపివేయాలని సూచించారు..ప్రజలకు అవసరమయ్యే మందులు, టాబ్లెట్స్, ఇంజెక్షన్ లు అందుబాటులో ఉంచుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. ప్రసవ మహిళలు, కిడ్నీ పేషెంట్లను జిల్లా కేంద్రంలోని ఆసుపత్రులకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలో శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లలో ఉన్న వారిని పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేశాం అని,పునరవాసా కేంద్రంలో ఆహారం ,తాగునీటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఎవరు చేపల వేటకు వెళ్ళ వద్దని, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. చేపలకు వేట కోసం విద్యుత్ వినియోగించే వారిపై కఠిన చర్యలు చేపడతాం మని హెచ్చరించారు మంత్రి సత్యావతి రాథోడ్.జిల్లా వాసులకు హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అత్యవసర సేవల కోసం హెల్ప్ లైన్ నెంబర్లను ఏర్పాటు చేశామని ప్రజలు దాన్ని సద్వినియోగించుకొవాలని కొరారు.

ఈ సమీక్ష సమావేశంలో పార్లమెంట్ సభ్యులు

మాలోత్ కవిత,స్థానిక ఎమ్మెల్యే శంకర్ నాయక్,జడ్పీ ఛైర్పర్సన్ అంగోత్ బిందు,జిల్లా కలెక్టర్ శశాంక,అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్,

స్థానిక మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాం మోహన్ రెడ్డి,

మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి,తహసీల్దార్ నాగ భవాని ఇతర,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్.ఆర్.ఐ. పెళ్లిళ్లపై అవగాహనకు పంజాబ్‌లో పలు కార్యక్రమాలు.. ఎన్.సి.డబ్ల్యు ఆధ్వర్యంలో నిర్వహణ

న్యూఢిల్లీ, జులై 12: 'ప్రవాస భారతీయుల (ఎన్.ఆర్.ఐ.ల) వివాహాల తీరుపై, ఎదురయ్యే ఇబ్బందులపై అవగాహనా కార్యక్రమాలు: చేయవలసిన పనులు, చేయకూడనివి, మన ముందున్న మార్గం' అనే అంశంపై పంజాబ్‌లోని వివిధ జిల్లాల్లో అనేక కార్యక్రమాలను జాతీయ మహిళా కమిషన్ (ఎన్.సి.డబ్ల్యు) ప్రారంభించింది. ప్రవాస భారతీయులతో జరిగే వివాహాల్లో ఎదురయ్యే ముప్పు గురించి సమాచారాన్ని తెలియజెప్పేందుకు, వాటిని నిరోధించగలగే ముందుజాగ్రత్త చర్యలు, బాధితులకు అందుబాటులో ఉన్న న్యాయ పరిష్కారాల గురించి తెలియజెప్పేందుకు ఈ కార్యక్రమాలను చేపట్టారు. ఎన్.సి.డబ్ల్యు. చైర్‌పర్సన్ రేఖా శర్మ, పంజాబ్ రాష్ట్ర ప్రవాస భారతీయ వ్యవహారాల మంత్రి కుల్‌దీప్ సింగ్, పంజాబ్ విశ్వవిద్యాలయం వైస్‌చాన్సిలర్ ప్రొఫెసర్ అరవింద్, ఎన్.సి.డబ్ల్యు సభ్య కార్యదర్శి మీతా రాజీవ్ లోచన్ ఈ కార్యక్రమాలకు హాజరయ్యారు.

పంజాబ్ విశ్వవిద్యాలయం న్యాయశాస్త్ర విభాగం సహకారంతో ఈ అవగాహనా కార్యక్రమాలను నిర్వహించారు. శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ (ఎస్.జి.పి.సి), పంజాబ్ రాష్ట్ర న్యాయసేవా ప్రాధికార సంస్థ, గురునానక్ దేవ్ విశ్వవిద్యాలయం, పంచాయతీలు, పలు స్వచ్ఛంద సంస్థలు, స్థానిక పోలీసుల సహాయంతో ఈ కార్యక్రమాలను నిర్వహించారు.

ఎన్.ఆర్.ఐ. వివాహాల్లో బాధితులైన వారికి వారి హక్కుల గురించి తెలియజెప్పేందుకు, భారతీయ న్యాయవ్యవస్థ పరిధిలో అందుబాటులో ఉన్న సహాయం పొందడంలో బాధిత మహిళలు ఎదురవుతున్న సవాళ్లను గురించి చర్చించేందుకు, వారు ఎదుర్కొంటున్న సమస్యలకు తగిన తగిన పరిష్కారాలు కనుగొనడం లక్ష్యాలుగా ఈ కార్యక్రమాలు నిర్వహించారు. బాధిత మహిళలకు సహాయం అదించేందుకు వివిధ అధికార యంత్రాంగాలు నిర్వర్తించే పాత్రపై కార్యక్రమంలో పాల్గొనే వారికి అవగాహన కల్పించేందుకు ప్రముఖ న్యాయ నిపుణులు, పరిపాలనా, విద్యారంగ నిపుణులను కూడా ఎన్.సి.డబ్ల్యు. ఆహ్వానించింది.

ఈ సందర్భంగా ఎన్.సి.డబ్ల్యు చైర్‌పర్సన్ రేఖా శర్మ మాట్లాడుతూ, ప్రత్యేకించి విద్యారంగంలో బాలికలకు బాలురతో సమాన అవకాశాలు కల్పించవలసిన అవసరం చాలా ఉందని అన్నారు. అప్పుడే బాలికలు సాధికారత సాధించి, సమాజంలో స్వతంత్రంగా నిలదొక్కుకోగలరని అన్నారు. "కుటుంబాలు, సమాజాలు తమ ఆలోచనా ధోరణిని, భావాలను మార్చుకున్నపుడే ఈ అవగాహనా కార్యక్రమాలు విజయవంతం అవుతాయి. మీ కుమార్తెకు వివాహం చేసే ముందుగా అన్ని విషయాలు సక్రమంగా చూసుకోండి. ఈ విషయంలో పూర్తి అవగాహనతో ఉండండి. ఈ దురాచారాన్ని నిర్మూలించడం మనందరి సమష్టి బాధ్యత. ఇందుకు సంబంధించి అవగాహన కల్పించేందుకు ఎన్.సి.డబ్ల్యు. చిత్తశుద్ధితో కట్టుబడి ఉంది. మాతో చేదోడుగా పనిచేయవలసిందిగా కోరుతున్నాం." అని రేఖాశర్మ అన్నారు.

ఈ అవగాహనా కార్యక్రమాలన్నింటినీ సాంకేతికంగా నాలుగు సమావేశ విభాగాలుగా విభజించారు. 'ఎన్.ఆర్.ఐ. వివాహాల్లో నష్టపోయిన మహిళలకు సహాయం అందించడంలో న్యాయశాఖ సహాయం' అనే అంశంపై మొదటి సమావేశం నిర్వహించారు. 'పోలీసుల పాత్ర'పై రెండవ సమావేశం, 'న్యాయ వ్యవస్థ యంత్రాంగం పాత్ర'పై మూడవ సమావేశం నిర్వహించారు. 'ఎన్.ఆర్.ఐ. వివాహాల్లో సామాజిక అంశాల పాత్ర'పై నాలుగవ సమావేశం నిర్వహించారు.

తాల్చేర్ బొగ్గు గనుల నుంచి బొగ్గు రవాణా చేయనున్న మహానది కోల్ రైల్వే లిమిటెడ్ (ఎంసిఆర్ఎల్)

న్యూఢిల్లీ, జులై 12: మహానది కోల్‌ఫీల్డ్ లోని తాల్చెర్ కోల్‌ఫీల్డ్స్ దాదాపు 52 బిటీ బొగ్గు నిక్షేపాలతో అతిపెద్ద గనులలో ఒకటిగా గుర్తింపు పొందింది. దేశంలో లభిస్తున్న బొగ్గు నిక్షేపాల్లో తాల్చెర్ కోల్‌ఫీల్డ్స్ 15% బొగ్గు నిక్షేపాలను కలిగి ఉంది. తాల్చర్ కోల్‌ఫీల్డ్‌లో అందుబాటులో ఉన్న నిక్షేపాలలో 63 % (33 బిటీ) కంటే ఎక్కువ నిక్షేపాలు 300 మీటర్ల కంటే తక్కువ లోతులో లభిస్తున్నాయి. దీనివల్ల ఓపెన్ కాస్ట్ మైనింగ్ లో ఉత్పత్తి ఎక్కువగా జరుగుతుంది.

ఆర్థిక సంవత్సరం 22 లో తాల్చెర్ కోల్‌ఫీల్డ్స్ లో 95 మిలియన్ టన్నుల (ఎంటీ) లకు మించి బొగ్గు ఉత్పత్తి జరిగింది. మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ మరియు దానికి కేటాయించిన బొగ్గు బ్లాక్‌ల నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరం నాటికి దాదాపు 200 ఎంటీ బొగ్గు, 2030 ఆర్థిక సంవత్సరం నాటికి దాదాపు 300 ఎంటీ బొగ్గు ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. వెలికి తీసిన బొగ్గును సమర్థవంతంగా తరలించడానికి తాల్చెర్ కోల్‌ఫీల్డ్స్ లో ఎంసిఆర్ఎల్ (మహానది కోల్ రైల్వే లిమిటెడ్) పేరుతో రైలు మార్గం నిర్మాణం దశలవారీగా ప్రారంభమైంది.

పీఎం గతి శక్తి కింద ఎంసిఆర్ఎల్ ప్రాజెక్టు ఫేజ్ ఎ , ఎఎ దశల నిర్మాణాన్నివిక్కువ ప్రభావం చూపే అవకాశం ఉన్న ప్రాజెక్ట్‌గా బొగ్గు మంత్రిత్వ శాఖ గుర్తించింది.31.08.2015న ఏర్పాటైన "మహానది కోల్ రైల్వే లిమిటెడ్ (ఎంసిఆర్ఎల్)" ఏర్పడింది. దీనిలో మహానది కోల్‌ఫీల్డ్ లిమిటెడ్ 64% వాటాతో, ఎఖీఆూఔలో 26% మరియు ఒడిషాలోని ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఆఆూ) 10% వాటా కలిగి ఉన్నాయి. .

ైలు మార్గాల ఒడిశాలోని అంగుల్ జిల్లా మీదుగా వెళుతుంది. భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో అంగుల్ మరియు జర్పా రైల్వే స్టేషన్లు ఉన్నాయి. తాల్చెర్-బలార్మ్ మార్గంలో బలార్మ్ వద్ద ఎంసిఎల్ ప్రైవేట్ సైడింగ్‌లో లోడింగ్ స్టేషన్ పనిచేస్తున్నది.

14 కి.మీ పొడవు ఎంసిఆర్ఎల్ ఫేజ్-1 (అంగుల్-బల్రామ్) ఈ సంవత్సరం నాటికి అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు. ఈ రైలు మార్గం తాల్చేర్ కోల్‌ఫీల్డ్స్‌లోని ఎంసిఎల్ గనుల నుంచి 25 ఎంటీ బొగ్గును తరలించడానికి ఉపయోగపడుతుంది.

54 కి.మీ ఎంసిఆర్ఎల్ ఫేజ్-ఎఎ (బల్రామ్-జర్పడ-టెంటులోయ్) నిర్మాణం డిసెంబర్2025 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నారు. ఇది తాల్చెర్ కోల్‌ఫీల్డ్స్ దక్షిణ భాగం మరియు మధ్య భాగంలో ఉన్న బొగ్గు బ్లాకుల మధ్య రవాణా సౌకర్యాన్ని అందిస్తుంది.

ప్రాజెక్టు ఫేజ్-ఎఎ నిర్మాణ కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయి. భూసేకరణ మరియు అటవీ అనుమతులు లభించాయి. ఈ రైలు మార్గం తాల్చేర్ కోల్‌ఫీల్డ్స్ లో ఉన్న సీఐఎల్ మరియు సీఐఎల్ కు చెందని బొగ్గు బ్లాకుల నుంచి ది58 ఎంటీల బొగ్గు తరలించడానికి వీలు కల్పిస్తుంది.

తాల్చేర్ బొగ్గు క్షేత్రాల నుంచి బొగ్గు తరలింపు అంశంలో ఎంసిఆర్ఎల్ రైలు మార్గం కీలక పాత్ర పోషిస్తుంది. రైలు కారిడార్ ద్వారా పారాదీప్ మరియు దాహ్రూ ఓడరేవులకు వేగంగా బొగ్గు రవాణా చేయడానికి వీలవుతుంది. దీనివల్ల రైలు మార్గంపై ఒత్తిడి తగ్గుతుంది. దీంతో రవాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. రైలు నెట్‌వర్క్‌తో పోలిస్తే షిప్పింగ్ మార్గాల ద్వారా సరకు రవాణా తక్కువ ఖర్చుతో జరుగుతుంది. దేశంలో దక్షిణ మరియు పశ్చిమ ప్రాంతంలో బొగ్గు లభ్యత మెరుగుపడుతుంది.

పార్లమెంట్ నూతన భవనం కప్పు పైనచెక్కినటువంటి జాతీయ చిహ్నాన్ని ఆవిష్కరించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జులై 12: పార్లమెంట్ నూతన భవనం పై కప్పు మీద చెక్కినటువంటి జాతీయ చిహ్నాన్ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న ఉదయం ఆవిష్కరించారు. "పార్లమెంట్ నూతన భవనం పై కప్పు మీద చెక్కినటువంటి జాతీయ చిహ్నాన్ని ఈ రోజు న ఉదయం పూట ఆవిష్కరించే గౌరవం నాకు లభించింది." అని పేర్కొన్నారు.

గోదావరి వరద ఉధృతిని పరిశీలించిన-ములుగు ఎమ్మెల్యే సీతక్క

ములుగు, జులై12 (నేటినిజం ప్రతినిధి):: ఈ రోజు ఏటూరు నాగారం మండల కేంద్రంలో వాడ గూడెం కరకట్ట పరిసర ప్రాంతాలలో రామన్న గూడెం పుష్కర ఘాట్ వద్ద గోదావరి వరద ఉధృతిని పరిశీలించారు కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క..

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కరకట్ట నిర్మాణ కోసం 137 కోట్లు మంజూరు అయినప్పటికీ టెండర్ జరిగిన ఇప్పటికీ పనులు చేపట్టక పోవడం వల్ల.. ఏటూరు నాగారం మంగపేట మండలాల ప్రజలు ప్రాణాలను అరి చేతిలో పెట్టుకొని బ్రతుకుతున్నారు అని ఏటూరు నాగారం రామన్న గూడెం మధ్య మాదిగ ఓర్రె తెగే పరిస్థితి ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళామన్నారు.

అధికారులు గ్రామాలలోని ప్రజాప్రతినిధులతో సమన్వయంతో చెరువులు, వాగుల, మరియు ప్రాజెక్టుల నీటి నిలువల గురించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ములుగు నియోజక వర్గం లో భారీ వర్షాలు ఉన్నందున గ్రామాలలో పాత ఇండ్లు, గుడిశ లలో, శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే నది తీరా గ్రామాలలో పెద్దలు తమ పిల్లలను నదులలోకి,వాగుల వద్దకి వెళ్లకుండా చూడాలని, వాగులు వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని అన్నారు..

భారీ వర్షాల దృష్ట్యా జిల్లాలో ఉన్న వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో వుంటూ.. ఎటువంటి ఆటంకాలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే ఆవకాశం ఉంటుదని కాబట్టి రోడ్డు రవాణా,విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా విధ్యుత్, రెవెన్యూ, ఆర్ ఉ బీ శాఖ అధికారుల సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాబోవు రెండు రోజులు పరిస్థితి ఇలాగే ఉంటుందని, భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో ప్రజల అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు ..ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇరుస వడ్ల వెంకన్న మండల అధ్యక్షులు చిటమట రఘు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, వావిలాల నర్సింగరావు, , ఓఆ అఫ్సర్ ఓఆ.అయూబ్ ఖాన్, జిల్లా నాయకులు ఓఆ ఖలీల్ ఖాన్, గుడ్ల దేవేందర్, తదితరులు పాల్గొన్నారు

కట్టలేరు వాగుపై పెరిగిన ఉధృతి.. 20 గ్రామాలకు నిలిచిన రాకపోకలు

అమరావతి, జులై 12: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం గంపలగూడెం మండలం వినగడప - తోటమూల గ్రామాల మధ్య కట్టలేరు వాగుపై వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. గంపలగూడెం మండల కేంద్రం నుండి విజయవాడ, మైలవరం వెళ్లే ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. 20 గ్రామాలకు రాకపోకలు బంద్ కావడంతో వాహన దారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎలాంటి ప్రమాదాలు

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ..

- 45 మందికి గాను రూ.27.70 లక్షల విలువైన చెక్కులు పంపిణీ..

ఖమ్మం, జులై 12: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నియోజకవర్గం వివిధ వ్యాధి, బాధలతో వివిధ ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకున్న బాధితులకు ముఖ్యమంత్రి గారి సహాయ నిధి నుండి మంజూరైన 45?సీఎంఆర్ఎఫ్ చెక్కులకు గాను రూ. 27.70 లక్షల విలువైన చెక్కులను ఖమ్మం వీడియోస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వయంగా పంపిణీ చేశారు.

ఒకప్పుడు ప్రభుత్వం నుండి ఒక చెక్కు రావాలంటే అది పెద్ద గొప్ప విషయంగా చూసే వారని, కాని నేడు సంక్షేమం కు సంబందించిన కోట్ల రూపాయల చెక్కులు నేడు అనేక రకాల పేదలకు అందిస్తున్నది తెలంగాణ ప్రభుత్వం అన్నారు.

నేటి వరకు 2946 చెక్కులను గాను రూ.12.32 కోట్ల రూపాయలు పంపిణి చేయడం సంతోషకరమన్నారు.

కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా ముక్తార్, సుడా చైర్మన్ విజయ్, కార్పొరేటర్ కమర్తపు మురళి, మక్బూల్, బుర్రి వెంకట్ కుమార్, దండా జ్యోతి రెడ్డి, నాయకులు తాజుద్దీన్, కొంటెముక్కల వెంకటేశ్వర్లు, మందడపు సుధాకర్, మందడపు నర్సింహారావు, అష్రీఫ్, పొన్నం వెంకటేశ్వర్లు, షకీనా, తదితరులు ఉన్నారు.

అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు.. కలెక్టర్ సంగీత

కరీంనగర్ , జులై 12: (నేటినిజం ప్రతినిధి): ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయని, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈరోజు జిల్లా కేంద్రం సమీపంలోని రంగంపల్లి వద్ద రాజీవ్ రహదారిపై ప్రవహిస్తున్న వరద నీటిని పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయన్నారు. జిల్లాలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని శాఖల అధికారులు పనిచేస్తున్నారన్నారు.

రైతులు తమ కులాల వద్ద స్టార్టర్లు నీటిలో ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాన్స్ ఫార్మర్లను, విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమత ప్రశాంత్ రెడ్డి, కమిషనర్ తిరుపతి, ఏసిపి సారంగపాణి, సిఐలు ప్రదీప్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, ఎస్ఐ లు రాజేష్, మహేందర్ తో పాటు పలువురు అధికారులున్నారు.

అధికారులపై మండిపడ్డ ఎమ్మెల్యే పార్థసారథి

అమరావతి, జులై 12: మచిలీపట్నంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పల హారిక అధ్యక్షతన కొనసాగింది. ఈ సమావేశానికి పెనమలూరు శాసనసభ్యులు పార్థసారథి, సింహాద్రి రమేష్, ఎమ్మెల్సీలు, జడ్పిటిసిలు, ఎంపీపీ, అధికారులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో శాసనసభ్యులు పార్థసారథి అధికారులపై మండిపడ్డారు. రైతులకు సమాచారం లేకుండా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందటం లేదని వారికి తెలియటం లేదని, అధికారులు తీరు మార్చుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు దీంతో అధికారులు చేసే తప్పిదాల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.



ఢిల్లీ లో తొలిసారి జరిగిన 'ఏఐ ఇన్ డిఫెన్స్' సింపోజియం, ఎగ్జిబిషన్ సందర్భంగా 75 కృత్రిమ మేధస్సు ఉత్పత్తులు/టెక్నాలజీలను ప్రారంభించిన రక్షణ మంత్రి

న్యూఢిల్లీ, జులై 12: రక్షణ మంత్రి శ్రీ రాజ్ నాథ్ సింగ్ 2022 జూలై 11న న్యూఢిల్లీలో రక్షణ మంత్రిత్వ శాఖ నిర్వహించిన మొట్టమొదటి 'ఏఐ ఇన్ డిఫెన్స్' (ఎఐడిఇఎఫ్) సింపోజియం , ఎగ్జిబిషన్ సందర్భంగా కొత్తగా అభివృద్ధి చేసిన 75 కృత్రిమ మేధస్సు (ఎఐ) ఉత్పత్తులు / సాంకేతికతలను ప్రారంభించారు.

'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' వేడుకల్లో భాగంగా ప్రారంభించిన ఈ ఉత్పత్తులు వివిధ డొమైన్ ల కిందకు వస్తాయి. వీటిలో ఎఐఐ ప్లాట్ ఫామ్ ఆటోమేషన్; అటానమస్/ అన్ మ్యాన్స్/రోబోటిక్స్ సిస్టమ్స్; బ్లాక్ చైన్ ఆధారిత ఆటోమేషన్; కమాండ్, కంట్రోల్, కమ్యూనికేషన్, కంప్యూటర్ ఇంటెలిజెన్స్, సర్వైవలెన్స్ ఇ నిఘా; సైబర్ సెక్యూరిటీ; మానవ ప్రవర్తనా విశ్లేషణ; ఇంటెలిజెంట్ మానిటరింగ్ సిస్టమ్స్; లెథల్ అటానమస్ వెపన్ సిస్టమ్స్; లాజిస్టిక్స్ -సప్లై చైయిన్ మేనేజ్ మెంట్, ఆపరేషనల్ డేటా ఎనలిటిక్స్; తయారీ -నిర్వహణ; నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ ఉపయోగించి సిమ్యులేటర్ లు/ టెస్ట్ ఎక్విప్ మెంట్ మరియు స్పీచ్/వాయిస్ విశ్లేషణ మొదలైనవి ఉన్నాయి.

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ అభివృద్ధి చేసిన ఏ ఐ ఎనేబుల్డ్ వాయిస్ ట్రాన్స్ క్రిప్షన్/అనాలిసిస్ సాఫ్ట్ వేర్ అనే డ్యూయల్ యూజ్ అప్లికేషన్ లు మంచి మార్కెట్ సంభావ్యతను కలిగి ఉన్న డి పి ఎస్ ఎస్ యు తో అభివృద్ధి చేసిన మూడు ఏ ఐ ప్రొడక్ట్ లు; భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ అభివృద్ధి చేసిన డ్రైవర్ ఫెటీగ్ మానిటరింగ్ సిస్టమ్, గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్ లు , ఇంజినీర్లు అభివృద్ధి చేసిన నాన్-డిస్ట్రక్టివ్ టెస్టింగ్ ఎక్స్ రేల్లో వెల్డింగ్ లోపాల ఏ ఐ ఎనేబుల్డ్ మదింపు లను ఈ ఈవెంట్ సందర్భంగా ప్రదర్శించారు.

ఏఐ రంగంలో గత నాలుగేళ్లలో సర్వీసెస్, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్డీఓ), డిఫెన్స్ పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ (డీపీఎస్యూ), ఐడెక్స్ స్టార్టప్స్, ప్రైవేట్ ఇండస్ట్రీ సంయుక్తంగా చేసిన కృషిని ప్రదర్శిస్తూ ఈ 75 ఉత్పత్తుల వివరాలతో కూడిన ఇ- పుస్తకం భౌతిక, ఇ-వెర్షన్ ను రక్షణ మంత్రి విడుదల చేశారు. ఈ ప్రయత్నాలను ప్రశంసిస్తూ, శ్రీ రాజ్ నాథ్ సింగ్ తన ప్రసంగంలో, మానవాళి అభివృద్ధిలో ఏ ఐ ఒక విప్లవాత్మక అడుగు అని అభివర్ణించారు. మానవుడు విశ్వంలో అత్యంత పరిణామం చెందిన జీవి అని చెప్పడానికి ఇది నిదర్శనమని అన్నారు. ఒక మానవ మేధస్సు జ్ఞానాన్ని సృష్టించడమే కాకుండా, జ్ఞానాన్ని సృష్టించే మేధస్సును అభివృద్ధి చేసుకోవడం విస్మయం కలిగిస్తోందని అన్నారు.

రక్షణ , ఆరోగ్యం , వైద్యం, వ్యవసాయ రంగం, వాణిజ్యం, వ్యాపారం, రవాణా సహా దాదాపు అన్ని రంగాల లోను ఏఐ ప్రవేశించిందని శ్రీ రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

మానవ స్పృహ సమిష్టితనాన్ని పెంపొందించడానికి, ఈ రంగంలో సమూల మార్పును తీసుకురావడానికి ఏ ఐ సామర్థ్యాన్ని పెంచాలని ఆయన రక్షణ రంగ వాటాదారులందరికీ పిలుపునిచ్చారు.

"యుద్ధాలలో పూర్తి మానవ భాగస్వామ్యం ఉన్నప్పుడు, ఏ ఐ అనువర్తనాల సహాయంతో కొత్త స్వయంప్రతిపత్తి ఆయుధాలు / వ్యవస్థలు అభివృద్ధి చేయబడ్డాయి. అవి మానవ నియంత్రణ లేకుండా శత్రు స్థావరాలను నాశనం చేయ గలవు. ఏ ఐ -ఎనేబుల్డ్ మిలిటరీ పరికరాలు పెద్ద మొత్తంలో డేటాను సమర్థవంతంగా నిర్వహించగలవు. సైనికులకు శిక్షణ ఇవ్వడంలో ఇది చాలా సహాయకారిగా ఉంటుందని కూడా రుజువు చేస్తోంది. రాబోయే కాలంలో, ఆగ్మెంటెడ్ ,వర్చువల్ రియాలిటీ టెక్నాలజీలను కూడా సమర్థవంతంగా ఉపయోగిస్తాము" అని ఆయన అన్నారు.

రక్షణ కోసం సృజనాత్మక , స్వదేశీ ఏ ఐ పరిష్కారాలను అందించడానికి , భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధి చేయడానికి రక్షణ మంత్రిత్వ శాఖ , సాయుధ దళాలు, డిఆర్ డిఒ, డిపిఎస్ యులు, పరిశ్రమ అర్థవంతమైన ప్రయత్నాలు చేస్తున్నాయని రక్షణ మంత్రి అభినందించారు.

సామాజిక సంక్షేమం , జాతీయ భద్రత కోసం, భారత దేశాన్ని ' ఏ ఐ గ్లోబ ల్ హ బ్' గామార్చడానికి ఏ ఐ ఆధారిత అప్లికేషన్ ల ను అభివృద్ధి చేయాలన్న ప్రధాన మంత్రి శ్రీనరేంద్ర మోదీ దార్శనికతను ఆయన గుర్తు చేశారు. భారత దేశం త్వరలోనే ఏఐ రంగంలో ప్రముఖ దేశాలలో ఒకటిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారుభవిష్యత్తు యుద్ధ సంపత్తి లో ఏఐ పోషించే కీలక పాత్రను దృష్టిలో పెట్టుకొని ఆయుధాలు/వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నట్టు శ్రీ రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. "రిమోట్ పైలటెడ్, మానవ రహిత వైమానిక వాహనాలు మొదలైన వాటిలో ఏఐ అనువర్తనాలను చేర్చడం ప్రారంభించాము. ఈ దిశగా మరింత ముందుకు సాగాల్సిన అవసరం ఉంది, తద్వారా మనం స్వయంప్రతిపత్తి కలిగిన ఆయుధ వ్యవస్థలను అభివృద్ధి చేయవచ్చు. రక్షణ రంగంలో ఏఐ, బిగ్ డేటా వంటి సాంకేతిక పరిజ్ఞానాలను సకాలంలో ప్రవేశపెట్టడం చాలా ముఖ్యం, తద్వారా మనం సాంకేతిక దశను విడిచిపెట్టకుండా, మన సేవల కోసం సాంకేతిక పరిజ్ఞానం గరిష్ట ప్రయోజనాన్ని పొందగలుగుతాము" అని ఆయన అన్నారు.

సేవల్లో ఏఐ అప్లికేషన్ లను శరవేగంగా ప్రోత్స హించడం కోసం పరిశ్రమతో ప లు ఎమ్ఒయు ల పై సంతకాలు జరిగాయని రక్షణ మంత్రి తెలిపారు. ఇన్నోవేషన్స్ ఫర్ డిఫెన్స్ ఎక్సలెన్స్ (ఐడెక్స్) చొరవల కింద అనేక ఏఐ సంబంధిత సవాళ్లు కూడా ఇవ్వబడ్డాయి. రేడియో ఫ్రీక్వెన్సీ స్పెక్ట్రమ్ మేనేజ్మెంట్, అండర్వాటర్ డొమైన్ అవేర్నెస్, శాటిలైట్ ఇమేజ్ అనాలసిస్ , ఫ్రెండ్ లేదా ఫో ఐడెంటిఫికేషన్ సిస్టమ్ సహా వివిధ డొమైన్ల కింద సవాళ్లు ఉన్నాయి. ఏ ఐ సాంకేతిక రంగంలో సంపూర్ణ స్వావలంబనను నిర్ధారించడానికి పరిశ్రమలు ,అంకుర సంస్థలు కొత్త మార్గాలను అన్వేషించాలని ,ప్రభుత్వంతో చేతులు కలిపి పనిచేయాలని ఆయన కోరారు.

"రష్యా సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశం. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో నిరంతరం పురోగతి సాధిస్తోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ' ఏ ఐ రంగంలో ఎవరు నాయకుడైతే వారు ప్రపంచ పాలకుడు అవుతారు' అని అన్నారు. 'వసుధైక కుటుంబం ' (ప్రపంచం మొత్తం ఒకే కుటుంబం) అనే సూత్రాన్ని భారతదేశం విశ్వసించినప్పటికీ, ప్రపంచాన్ని పరిపాలించే ఉద్దేశం లేదు, మన ఏఐ సాంకేతిక పరిజ్ఞానం సామర్థ్యాన్ని మనం అభివృద్ధి చేసుకోవాలి, తద్వారా ఏ దేశమూ మనను పాలించడం గురించి ఆలోచించదు" అని శ్రీ రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

రక్షణ రంగాన్ని బలోపేతం చేయడంలో విద్యారంగం పోషించగల ముఖ్యమైన పాత్ర గురించి రక్షణ మంత్రి ప్రస్తావిస్తూ, అత్యాధునిక ఏఐ పరిశోధనను కొనసాగించడంలో ఎంఒడి పరిశోధనా వేదికలు, డిఆర్ డిఒ ,డిపిఎస్ యులు వివిధ సంస్థలకు మద్దతు ఇస్తున్నాయని తెలిపారు.

సాంకేతిక అభివృద్ధి నిధి ప్రాజెక్టులు, 'డేర్ టు డ్రీమ్' పోటీల ద్వారా ఏఐ రంగంలో పురోగతి సాధించడానికి డిఆర్ డిఒ ప్రయత్నాలు చేస్తోందని ఆయన అన్నారు. దేశ వ్యాప్తంగా అనేక డిఫెన్స్-ఇండస్ట్రీ-అకాడెమియా సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేశామని, వాటిలో చాలా వాటి చార్టర్లలో ఏఐకి ప్రాముఖ్యత ఉందని ఆయన చెప్పారు.

"మన దేశం శాస్త్ర, సాంకేతిక శిక్షణ పొందిన యువత తో నిండి ఉంది, వారుసృజనాత్మకత , జాతి నిర్మాణానికి దోహదం చేయాలనే కోరిక కలిగి ఉన్నారు. అటువంటి పరిస్థితిలో, రాబోయే కాలంలో మన దేశంతో పాటు ప్రపంచ సాంకేతిక అవసరాలను కూడా తీర్చే దిశగా మనం ముందుకు సాగుతాం. సాయుధ దళాల కోసం భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం ఎంఓడి సంస్థల ఆదేశం అయినప్పటికీ, దాని స్పిన్-ఆఫ్ ప్రయోజనాలు పౌరులకు కూడా అందుబాటులో ఉంటాయి" అని శ్రీ రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

మానవత్వం ,ప్రపంచ శాంతితో పాటు స్వంత రక్షణ ,భద్రత గురించి ఆలోచించాల్సిన అవసరాన్ని రక్షణ మంత్రి నొక్కి చెప్పారు."ప్రారంభ దశలో ఏ ఐ నైతికత, దాని సంభావ్య ప్రమాదాల గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఒక కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టినప్పుడల్లా, సమాజం దానికి అనుగుణంగా మారడానికి సమయం పడుతుంది. ఈ పరివర్తన కాలంలో, కొన్నిసార్లు సవాలుతో కూడిన పరిస్థితి తలెత్తుతుంది. ఏ ఐ అనేది ఒక భారీ మార్పును తీసుకువచ్చే ఒక సాంకేతిక పరిజ్ఞానం కనుక, ఏదైనా చట్టపరమైన, నైతిక, రాజకీయ ,ఆర్థిక సవాళ్లకు మనం ముందుగానే సిద్ధంగా ఉండాలి. మనం ఏ సి భవిష్యత్తును సానుకూల దృక్పథంతో చూడాలి, కానీ సిద్ధంగా ఉండాలి. మానవాళి సంక్షేమం, అభివృద్ధి , శాంతి కోసం మనం ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉ పయోగించాలి. దాని ప్రజాస్వామ్య వినియోగాన్ని నిర్ధారించడానికి మనం కృషి చేయాలి" అని ఆయన అన్నారు.

రక్షణ శాఖ కార్యదర్శి డాక్టర్ అజయ్ కుమార్ స్వాగతోపన్యాసం చేస్తూ, రక్షణ రంగంలో ఎఐని ఉపయోగించడాన్ని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు, సాయుధ దళాలు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సన్నద్ధం అయ్యేలా చూడటానికి ఈ దిశగా అన్ని ప్రయత్నాలు చేయడానికి ఎంఒడి నిబద్ధతను పునరుద్ఘాటించారు. రక్షణ రంగంలో ఏఐని వ్యూహాత్మకంగా విలీనం చేయడానికి 2018 లో ఒక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేశామని, మూడు నెలల్లో అది సిఫార్సులను అందచేసిందని ఆయన తెలిపారు. ఈ సిఫారసులను రక్షణ మంత్రి నేతృత్వంలోని డిఫెన్స్ ఏఐ కౌన్సిల్ ద్వారా అమలు చేశారు. ఈ 75 ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో, జాతీయ భద్రతను బలోపేతం చేయడంలో త్రివిధ దళాలు,, డిఆర్ డిఒ, డిపిఎస్ యులు, పరిశ్రమల క్రియాశీలకమైన ప్రయత్నాలను

డాక్టర్ అజయ్ కుమార్ ప్రశంసించారు. మరో 100 కు పైగా ప్రాజెక్టులు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని ఆయన అన్నారు.

నావికా దళాధిపతి అడ్మిరల్ ఆర్ హరి కుమార్, ఆర్మీ స్టాఫ్ చీఫ్ జనరల్ మనోజ్ పాండే, రక్షణ పరిశోధన ,అభివృద్ధి శాఖ కార్యదర్శి, డిఆర్ డిఒ చైర్మన్ డాక్టర్ జి సతీష్ రెడ్డి, వైమానిక దళ వైస్ చీఫ్ ఎయిర్ మార్షల్ సందీప్ సింగ్, ఎమ్ ఓ డి కి చెందిన ఇతర సీనియర్ సివిల్ ,మిలటరీ అధికారులు, విదేశాల రాయబారులు, పరిశోధనా సంస్థలు, విద్యా సంస్థలు, పరిశ్రమల ప్రతినిధులతో పాటు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

2025 నాటికి రూ.35,000 కోట్ల రక్షణ ఎగుమతులను సాధించి, దేశీయ పరిశ్రమకు ఊతమివ్వాలన్న ఎంఓడీ దార్శనికతకు అనుగుణంగా, ఇటీవలి సంవత్సరాల్లో అత్యధిక రక్షణ ఎగుమతులను సాధించినందుకు గాను ప్రభుత్వ రంగం నుంచి భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ కు, ప్రైవేట్ రంగం నుంచి ఇండో-ఎంఐఎంకు 'రక్షా నిర్యాత్ రత్న' అవార్డులను ప్రదానం చేశారు.

ఫ్యూచరిస్టిక్ ఏ ఐ పరిష్కారాలపై ప్రకాశవంతమైన సృజనాత్మక ఆలోచనలను పొందడం కోసం నిర్వహించిన 'జెన్ నెక్స్ట్ ఏ ఐ ' సొల్యూషన్స్ కాంపిటీషన్ మొదటి మూడు స్థానాల్లో నిలిచిన ముగ్గురు విద్యార్థులను కూడా రక్షణ మంత్రి సత్కరించారు. రక్షణ రంగంలో ఏఐ కి సంబంధించిన కొత్త ఆలోచనలను ఉత్తేజపరిచేందుకు, సర్వీసెస్, అకాడెమియా, విద్యార్థులు, రీసెర్చ్ ఆర్గనైజేషన్ లు , ఇండస్ట్రీల నుంచి చురుకైన భాగస్వామ్యంతో మూడు ప్యానెల్ డిస్కషన్ లు కూడా నిర్వహించారు. ఆవిష్కర్తలు తమ సామర్థ్యాలు, ఉత్పత్తులు ,అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రదర్శించడానికి ప్రత్యేక అవకాశాన్ని కల్పించే ఒక ఎగ్జిబిషన్ కూడా ఈ సందర్భంగా ఏర్పాటయింది.

దళితబంధు లబ్ధిదారులకు ట్రాక్టర్లు, అశోక్ లైలానీడ్ వెహికిల్స్, జేసిబిలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, కలెక్టర్ వి.పి గౌతమ్

ఖమ్మం, జులై 12: (నేటినిజం ప్రతినిధి): భారతదేశంలోనే బ్యాంక్ లింకేజి లేకుండా అట్టడుగు వర్గాల అభివృద్ధి లక్ష్యంగా నేరుగా డబ్బులు ఏకౌంట్ లో వేసే గొప్ప పథకాన్ని కేసీఆర్ రూపొందించారు.

ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా పక్కదారి పట్టకుండా నేరుగా లబ్దిదారుని ఎకౌంట్ లో డబ్బులు నగదు జమ అయితే వాటితో వారికి వచ్చిన నచ్చిన పని చేసుకునేలా, వ్యాపారవో, వ్యవసాయంలో, యంత్రలో, తయారీ కంపెనిలో మీ ఇష్టం వచ్చిన పని చేసుకునే విదంగా ఎవరి ప్రమేయం లేకుండా ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం.

రైతు బంధు, రైతు భీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఇప్పుడు దళిత బందు ఇన్ని సంక్షేమ పతకాలు అవలంబిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం.

ఎవరు నిత్యం ప్రజలలో ఉంటున్నారో, ఎవరు ప్రజా సంక్షేమ పథకాలను అవలంబిస్తున్నారో మీకు తెలుసు. ఇటువంటి ప్రభుత్వాన్ని మీరు గుర్తుపెట్టుకోవాలి.

మన మండలంలో మన నియోజకవర్గలో బిటి రోడ్ లేని గ్రామం లేదు ఎక్కడో ఉన్న తండాలకు కూడా బిటి రోడ్స్ వేశాం.

బిసి.యస్ సి., యస్.టి , మైనారిటీ వెల్ ఫెర్ కూడా ఇంటర్ మీడియట్ అప్ గ్రేడ్ చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం.

పురుగుల అన్నం కూడా దొరకని పరిస్థితులనుండి ప్రస్తుతం సన్న బియ్యం భోజనం మన పిల్లలకు అందుతుంది అంతే తెలంగాణ ప్రభుత్వం వల్ల.

మన లంకసాగర్ ఆసుపత్రిలో కరెంటు పోతే సెల్ లైట్ లో సుఖ ప్రసవం చేసారు మన డాక్టర్లు ఎటువంటి ఆపరేషన్ తావు లేదు. అసలు డాక్టర్లు లేని ఆసుపత్రి లేదు అంటే కారణం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక ద్రుష్టి పెట్టి ప్రజలు ఇబ్బంది లేకుండా పరిపాలిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ ఈ పథకం ప్రవేశపెట్టినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదరికమే గీటురాయి తప్ప ఎటువంటి రాజకీయాలకు తావు లేదు.

పారదర్సకంగా లబ్దిదారుల ఎకౌంట్ లో డబ్బులు పడటమే కాకుండా కళ్ళ ముందు యూనిట్ కనిపిస్తుంది.

ఒకే సారి అందరికి ఏ ప్రభుత్వం ఇవ్వలేదు ఒక పద్ధతి ప్రకారం ఒకరి తర్వాత ఒకరికి అందరికి అందుతాయి అని తెలియచేస్తున్నాం.

కంపెనీల కోసం పెట్టిన పథకం కాదు ఇది. కంపెనిలకు సంబంధం లేదు ప్రజలకోసం పెట్టిన పథకం ఇది.

మీరు ఈ యూనిట్ల ను నడుపుతున్న విధానం అందరికి స్ఫూర్తి దాయకం కావాలి.

ఇతర కులాలు ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టినా ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టిన దళితుల కోసం తీసుకున్న ఈ నిర్ణయాన్ని మీరు బ్రష్టు పట్టించి యూనిట్లు అమ్ముకోవటం లాంటివి చేస్తే మన దళిత జాతిని మోసం చేసినట్లు అవుతుంది. అలాంటి పని చేయొద్దు అని మనవి

కలెక్టర్ కామెంట్స్ :

ప్రతి నియోజకవర్గలో 100 దళిత బందు యూనిట్స్ ని పైలెట్ ప్రాజెక్ట్ గా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

మంగళవారం తో నత్తువల్లి నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో యూనిట్ల పంపిణీ పూర్తి అవుతుంది.

100% పంపిణీ జరుగుతుంది ముఖ్య కారణం బ్యాంక్ లింకేజి లేకపోవటం ముఖ్య కారణం.

రిస్ట్రిక్షన్స్ లేని పథకం ఇది. యూనిట్ ఎంపిక మీదే, అది ఎక్కడ పెట్టువాలోకూడా మీ ఇష్టమే... నిబందనాలు ఏమి లేకుండా పూర్తి స్వేచ్ఛగా ఇక్కడ మీరు యూనిట్స్ తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు ఇచ్చింది.

రాబోయే రోజులలో మొత్తం నియోజకవర్గం మీ వైపు చూస్తుంది.

మీకు వచ్చిన ఈ యూనిట్లను పూర్తి స్థాయిలో వినియోగించుకొని అందరికి ఆదర్శంగా నిలవాలి అని కోరుకుంటున్నాను.

రాజీవ్ రహదారి పైకి భారీ వరద నీరు.. వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం

కరీంనగర్ , జులై 12: (నేటినిజం ప్రతినిధి): మెడ పేరు తెలియకుండా కురుస్తున్న భారీ వర్షానికి రాజీవ్ రహదారి నుండి భారీగా వరద నీరు ప్రవహిస్తోంది. మంగళవారం ఉదయం నుండి వర్షం కురుస్తుండడంతో పెద్దపెల్లి జిల్లా రంగంపల్లి శివారులో గల రాజీవ్ రహదారి పైనుండి వరద నీరు ప్రవహిస్తోంది.

ఏదో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. పెద్దపల్లి ఏసీపి సారంగపాణి, సిఐలు ప్రదీప్ కుమార్, అనిల్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐలు రాజేష్, మహేందర్, వెంకటకృష్ణ లతోపాటు సిబ్బంది ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

బస్తీ దవాఖన నూతన జెసిబి ని ప్రారంభించిన మంత్రి పువ్వాడ..

ఖమ్మం, జులై 12: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ, తదితర పనుల నిమిత్తం నూతనంగా కొనుగోలు చేసిన కేస్ 770 ఈఎక్స్ అధునాతన జెసిబి ని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కలసి ప్రారంభించారు. ఆనంతరం డిఆర్ఎఫ్ టీమ్ కి రెయిన్ కోట్స్, సేఫ్టీ దుస్తులు ఆయా సిబ్బందికి పంపిణీ చేశారు.

సామాన్యుడికి ఆధునాతనమైన, మెరుగైన వైద్యం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

ఖమ్మం నగరం 2వ డివిజన్ పాండురంగాపురంలో ఎర్పాటు చేసిన బస్తీ దవాఖన ను వారు ప్రారంభించారు.

వారి వెంట మేయర్ పునుకొల్లు నీరజ, కలెక్టర్ వీపీ గౌతం, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ విజయ్, డిఏం ఎహెచ్వో మాలతీ, కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, కమర్తపు మురళి, మలిదు వెంకటేశ్వర్లు, మున్సిపల్ డిఈ రంగారావు, నాయకులు తదితరులు ఉన్నారు.

కొలంబోలో మంటెక్కిన టమాట, ఉల్లి

కొలంబో, జులై 12: శ్రీలంక ఆర్థిక సంక్షోభంతో కూరగాయలు, నిత్యావసరాల ధరలు చుక్కలు తాకుతున్నాయి. 1948లో స్వాతంత్ర్యానంతరం శ్రీలంక కనివినీ ఎరుగని ఆర్థిక, రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. సంక్షోభ సెగలతో కూరగాయలు, నిత్యావసరాల ధరల పెరుగుదలతో సామాన్యుడి జేబుకు చిల్లుపడుతోంది. కూరగాయల ధరలు రెట్టింపు కాగా ఏడాది కిందట బియ్యం ధర కిలో రూ 145 కాగా ఇప్పుడది రూ 220కి ఎగబాకింది.

క్యారెట్ కిలో ఏకంగా రూ 490 పలుకుతోంది. ఇంధన ధరల పెరుగుదలతో శ్రీలంకలో ద్రవ్యోల్బణం ఎగబాకింది. ధరల పెరుగుదలను కట్టడి చేసేందుకు, కరెన

కంట్రోల్ రూమ్ ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉండాలి..!

– మెదక్ కంట్రోల్‌రూమ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హరీశ్.

మెదక్ జూలై 12 (నేటి నిజం ప్రతినిధి) రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని... ఈ కంట్రోల్ రూమ్‌లో ఇరవై నాలుగు గంటల పాటు అందుబాటులో ఉండి సమాచారం తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ హరీశ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్‌లోని కంట్రోల్‌రూమ్‌ను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా ఏమైనా ఇబ్బందులు, విపత్కర పరిస్థితులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు 08452?223360, 9391942254 లకు ఫోన్ చేయాలని రెండు షిఫ్టులలో కంట్రోల్‌రూమ్‌లో సిబ్బంది ఇరవై నాలుగు గంటల పాటు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు వర్షాల వల్ల తమకేమైనా ఇబ్బందులు, సహాయక చర్యలు కావాలంటే కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయాలని కలెక్టర్ హరీశ్ స్పష్టం చేశారు. ఈ కంట్రోల్ రూమ్‌లో రెవెన్యూ, పోలీసు, విద్యుత్తు, ఇరిగేషన్, రోడ్లు భవనాల శాఖ అధికారులు, సిబ్బంది ఉండాలని కలెక్టర్ తెలిపారు.

గిరిజనులు ప్రకృతిని పూజించే పండుగ....సీత్ల

–ఆనవాయితీని కొనసాగిస్తున్న గిరిజనులు

–దాటుడు పండుగగా స్థానికంగా ప్రసిద్ధి

మహబూబాబాద్, జులై 12 (నేటినిజం ప్రతినిధి): మహబూబాబాద్,పెద్దవంగర మండలంలోని రామచంద్ర తండా మరియు వివిధ గ్రామాలలో గిరిజనులు ప్రత్యేక నిర్వహించే సీత్ల భవాని(దాటుడు) పండుగ గిరిజన తండాలలో ప్రారంభమయ్యాయి. ప్రకృతి దేవతలను ఆరాధిస్తూ పశు సంపద వర్ధిల్లాలని చెరువులు,కుంటలు పూర్తిగా నిండి సమృద్ధిగా పాడి పంటలు పండాలని మరియు గిరిజన తండాలలో వివిధ వ్యాధులు ఇతర గాలిలు సోకకుండా గిరిజనులు జరుపుకునే పురాతన సాంప్రదాయ పండుగ సీత్ల భవాని (దాటుడు పండుగ) .అతి పురాతన ఈ పండుగను పెద్ద పుసాల కార్తె రెండవ మంగళవారం రోజున తమ తొలి పండుగ నేటికీ మారుమూల తండాలో లంబాడీలు అత్యంత వైభవంగా జరుపుకుంటారు. అనాదిగా పశుపోషణ ప్రధాన వృత్తిగా స్వీకరించి జీవన ఆధారంగా తీసుకొని పశుగణాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న లంబాడ జాతి వంశపారపర్యంగా, వారసత్వంలో భాగంగా పశు పోషణ కొనసాగిస్తున్నారు పశువులను దైవంగా భావించి ఉత్సవాలు నిర్వహించే సాంప్రదాయం కూడా ఈ జాతి తరాలు నిర్వహించడం గమనార్హం. పశుపోషణలో వీరికిఎంత ప్రాముఖ్యత ఇస్తారో మనం అర్థం చేసుకోవచ్చు. ఉత్సవాలను సీత్ల పండుగగా లంబాడీలు ఏళ్ళుగా కొనసాగిస్తున్నారు.

ఆహ్వానం

తెలంగాణ భాషా,సాంస్కృతికశాఖ సౌజన్యంతో

గజల్ సాహిత్య వేదిక

కందిబండ విజయలక్ష్మి గారి ప్రముఖ గజల్ కవయిత్రి

'చంద్రసఖి' గజల్ సంపుటి ఆవిష్కరణ సభ

తేది:-17-07-2022,ఆదివారం,మ.1 గం.కు.రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్

కృతి స్వీకర్త:-. శ్రీ మామునూరి చంద్రశేఖర్ రావు.
రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయ్

సభాధ్యక్షులు:- శ్రీ కోరుప్రోలు మాధవ రావు.
సుప్రసిద్ధ గజల్ కవి

ముఖ్య అతిథి,ఆవిష్కర్త:- శ్రీ జూలూరి గౌరీ శంకర్
అధ్యక్షులు,తెలంగాణ సాహిత్య అకాడమి

గౌరవ అతిథులు:- శ్రీ డా.సీతారామ్
కాళోజీ అవార్డు గ్రహీత,కవి,విమర్శకులు

శ్రీ ప్రొ.ముకుంద సుబ్రహ్మణ్య శర్మ.
సుప్రసిద్ధ గజల్ కవి,విశ్రాంత ఆచార్యులు (KU)

శ్రీ కేశిరాజు కృష్ణ.
ప్రముఖ గజల్ గాయకులు

ఆత్మీయ అతిథులు:- డా.ఉమాదేవి ప్రసాద్ రావు జంధ్యాల.
సుప్రసిద్ధ గజల్ కవయిత్రి

పుస్తక పరిచయం శ్రీ పోతగాని సత్యనారాయణ.
ప్రముఖ గజల్ కవి,పరిశోధకులు

శ్రీ ఇరివింటి వెంకటేశ్వర శర్మ.
అధ్యక్షులు,గజల్ సాహిత్యవేదిక,
ప్రముఖ గజల్ కవి,

అభినందనలతో....గజల్ సాహిత్య వేదిక,ఫేస్ బుక్ సమూహం

భద్రాద్రిలో తగ్గుతున్న గోదావరి..

–అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచన.. సహకరించాలని ప్రజలను కోరిన మంత్రి పువ్వాడ..

భద్రాద్రి కొత్తగూడెం, జులై 12 (నేటినిజం ప్రతినిధి) :పరవళ్లు తొక్కుతున్న గోదారమ్మ భద్రాచలంలో తగ్గుముఖం పట్టింది. ఉదయం 10 గంటలకు భద్రాచలం వద్ద 52.8 అడుగులు ఉండగా ఎగువన కురుస్తున్న వర్షాల కారణముగా ఒకేసారి పెరిగిన గోదావరి నెమ్మదిగా తగ్గుతుంది.

దిగువ ప్రాంతాలైన కూనవరం, వి ఆర్ పురం, వేలేరుపాడు, కుక్కునూరు, పోలవరం మండలాలలో గోదావరి ఉధృతి పెరుగుతుంది.

మరో మూడు రోజులు పాటు భారీ వర్షాలు ఉన్నాయని ఓ పక్క వాతావరణ శాఖ సూచిస్తుంది.

ఇప్పటికీ భద్రాచలం జిల్లా అధికారులను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అప్రమత్తం చేయగా.. పునరావాస కేంద్రాల్లో అన్ని సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

ముఖ్యమంత్రి కేసీఅర్ సూచనల మేరకు మంత్రి పువ్వాడ భద్రాచలంలోని బస చేసి, ప్రభుత్వం తరుపున కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, క్షేత్ర స్థాయిలో యంత్రాంగాన్ని ఉత్తేజ పరిచారు.

జిల్లా యంత్రాగానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తు, ఎలాంటి విపత్కర పరిస్తితులు ఎదురొచ్చినా వాటిని సమర్థవంతంగా ఎదుర్కునే విధంగా వారికి మనో ధైర్యం కల్పించారు.

భారీ వర్షాల వల్ల ఇప్పుడు, వరద తాకిడి తగ్గిన తరువాత వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వరద విపత్తును ఎలా ఎదుర్కుంటామో తరువాత విష జ్వరాలు ప్రబలకుండా అంతే జాగ్రత్తలు పాటించాల్సి అవసరం ఉందన్నారు.

వరదల వల్ల సీజనల్ వ్యాధులు అధికంగా ప్రబలే అవకాశం ఉందని, దీన్ని ఎదుర్కొనేందుకు అన్ని రకాలుగా సిద్దంగా ఉండాలన్నారు. మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, డయేరియా తదితర రోగాల పట్ల అవగాహన పెంచాలని, రోగ నిర్ధారణ పరీక్షలు వెంటనే నిర్వహిస్తూ అవసరం అయిన వారికి చికిత్సలు అందించాలన్నారు.

సబ్ సెంటర్ స్థాయి నుండి జిల్లా ఆసుపత్రి వరకు వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, పంచాయతీ రాజ్, మున్సిపల్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుంటూ వరద బాధితులతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలకు సైతం వైద్య సేవలు అందించాలన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంలో, స్థానిక ప్రజా ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకోవాలన్నారు.

108 వాహనాలు వెళ్ళలేని ప్రాంతాలు ముందే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలన్నారు. వాగులు పొంగటం, రోడ్లు చెడి పోవడం వల్ల కొన్ని గిరిజన ప్రాంతాలకు రోడ్ కనెక్టివిటీ పోయే అవకాశం ఉంటుందన్నారు. అలాంటి చోట్ల రోగులతో పాటు గర్భిణుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందించే మందుల సంఖ్యను తెలంగాణ ప్రభుత్వం గణనీయంగా పెంచిందన్నారు.

ఇప్పటి వరకు 720 గా ఉన్న మందుల జాబితాను 843కు పెంచింది. దీంతో కొత్తగా 123 రకాల మందులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులోకి రానున్నాయని వివరించారు.

ప్రతి వైద్యుడికి ఈ జాబితాలోని మందుల వివరాలు తెలిసేలా బుక్ లేట్ ను ప్రభుత్వం ఇస్తుందని అయా బుక్ లేట్ తో పాటు మందులను జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు చేరే విధంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి బాధ్యత తీసుకోవాలన్నారు.

పునరావాస కేంద్రాలతో పాటు ఇతర ప్రాంతాలలో సైతం క్రమం తప్పకుండా బ్లీచింగ్, శానిటేషన్, క్లోరినేషన్ చేయలని, మురుగు నీరు నిలువ లేకుండా చూడాలని అందుకు తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులని సూచించారు.

ముఖ్యమంత్రి కేసీఅర్ సలహాలు, సూచనలు పాటిస్తూ జిల్లా యంత్రాంగానికి తగు సూచనలు ఇస్తూ వరద బాధితులకు కావాల్సిన అన్ని వసతులు సౌకర్యాలు ప్రభుత్వం తరుపున కల్పించారు.అందుకు తగ్గట్టు జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పి వినీత్ నేతృత్వంలో అధికారులు సిబ్బంది సహాయక చర్యల్లో చురుకుగా పాల్గొన్నందుకు వారిని అభినందించారు.ఏది ఏమైనప్పటికి వరద ఉధృతి పూర్తిగా తగ్గి సాధారణ స్థితికి వచ్చే వరకు అధికారులు ఇదే స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని ప్రజలందరూ సహకరించాలని కోరారు.

అప్రమత్తత, ముందు జాగ్రత్త తో ఉండాలి.... !-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

సంగారెడ్డి, జూలై 12 (నేటి నిజం ప్రతినిధి) జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులకు ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ నుండి కలెక్టర్ శరత్ అదనపు కలెక్టర్లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కంటిన్యూగా పడుతున్న వర్షాలతో జిల్లాలో ఎలాంటి దుర్ఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముందస్తు చర్యలు తదితర విషయాలపై జిల్లా అధికారులు, డివిజనల్, మండల స్థాయి అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు, కుంటలు, చెరువులు కాలువలు నిండు కుండను తలపిస్తున్నాయన్నారు.

ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా వారిని సంరక్షించాలని, అత్యవసర పరిస్థితుల్లో సురక్షిత ప్రాంతాలకు తరలించేలా ఏర్పాటు చేసుకోవాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు.

ఇరిగేషన్ ట్యాంక్ లన్నింటిని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో ఉండి పరిశీలించాలన్నారు. 75% ఎస్ ఎఫ్ టి కెపాసిటీ ఉన్న చెరువులు, అలుగు పాడుతున్నవి,వంద శాతం సర్ ప్లస్ ఉన్న చెరువులను మండల స్థాయిలో తాసిల్దార్, పోలీస్ ,ఇరిగేషన్ అధికారులు గ్రామపంచాయతీ ప్రతినిధులు, కార్యదర్శితో కలిసి సంయుక్తంగా పరిశీలించాలని సూచించారు. ఇతర ట్యాంకుల ను పరిశీలించి నివేదిక ఇవ్వాలని, అదేవిధంగా సమస్యాత్మకమైన వాటిని గుర్తించి వాటి వివరాలు, తీసుకున్న చర్యల నివేదికను ఇవ్వాలని, రిజర్వాయర్స్ కు సంబంధించి ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని నీటిపారుదల శాఖ ఎస్. ఈ.కి సూచించారు.

గ్రామపంచాయతీ లలో ఎంపీడీవో పంచాయతీ సెక్రటరీ, పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్, రెవిన్యూ శాఖల అధికారులు లో లైన్ ఏరియా లను గుర్తించి తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

గ్రామపంచాయతీలలో నీటి ట్యాంక్ లలో క్లోరినేషన్ కచ్చితంగా జరగాలని, పారిశుద్ధ్య నిర్వహణ క్రమం తప్పకుండా సక్రమంగా జరగాలన్నారు. మురుగు కాలువలలో నీరు నిలవకుండా చూడాలని, ఆయిల్ బాల్స్ వేయాలని, పబ్లిక్ ఇన్స్టిట్యూషన్స్ అన్నింటిని శానిటేషన్ చేసేలా చర్యలు చేపట్టాలని డి.పి. ఓ.కు సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి టాంటాం వేసి వారిని ఇతర సురక్షిత ప్రాంతంలో ఉండేలా చూడాలని తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలలో వాటర్ టెస్టింగ్ చేయించాలని చెప్పారు.

చేపల వేటకు వెళ్లే వారిని వెళ్ళవద్దని హెచ్చరించాలని, అదేవిధంగా గొర్రెలు ,మేకలను బయటకు తీసుకువెళ్ల వద్దని గొర్రె కాపరులకు సూచించాలని ఆయా అధికారులకు ఆదేశించారు.

కురుస్తున్న భారీ వర్షాలకు చెట్లు విరిగి కరంట్ స్తంభాల పై పడి పోల్స్ విరగడం, లైన్స్ తెగడం జరుగుతాయని, కరంట్ స్తంభాల వద్ద కానీ, కరంట్ తీగల కింద, ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఉండకూడదని, అదే విదంగా బావులు వద్ద తడిసిన చేతులతో స్టార్టర్ డబ్బాలు కానీ, మోటార్ సర్వీస్ వైర్ సరిచేయుట లాంటివి ప్రమాదకరమని రైతులను చైతన్య పరచాలని తెలిపారు. ఎలక్ట్రిసిటీకి సంబంధించిన డ్యామేజెస్ నివేదికను ప్రతిరోజు ఇవ్వాలని విద్యుత్ శాఖ ఎస్. ఈ.కి సూచించారు.

రోడ్లు, కల్వర్టుల పరిస్థితులను పరిశీలించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,లో లెవెల్ బ్రిడ్జిల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారు సూచించారు.

వరద వచ్చే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ఎత్తుగా ఉన్న ప్రదేశంలో ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. సివిల్ సప్లై అధికారులు అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు స్టాక్ అందించేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని పిహెచ్సిలు, సబ్ సెంటర్లు, ఆశాలు, ఏ ఎన్ ఎం ల వద్ద అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని,108 అంబులెన్స్ వాహనాలను ప్రాధాన్యత పరంగా ఆయా సెంటర్లలో అందుబాటులో ఉంచాలని డి ఎం అండ్ హెచ్ ఓ కు సూచించారు.

శిధిలావస్థలో ఉన్న పాఠశాలలను, హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలను డి ఈ ఓ, సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు తనిఖీ చేసి ప్రత్యామ్నాయ భవనాలను చూడాలని ఆదేశించారు.

నీటి సరఫరా పైపులైన్లు అన్నింటిని తనిఖీ చేయాలని, నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని, మిషన్ భగీరథ పైప్ లైన్లు లీకేజీలు ఉంటే గుర్తించి సత్వరమే పరిష్కరించాలని ఆర్. డబ్ల్యూ. ఎస్. అధికారులకు అదేశినీచారు.

పంట,ఆస్తి, ప్రాణ నష్టాలకు సంబంధించిన వివరాలను ఆయా అధికారులు రోజువారిగా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

జిల్లాస్థాయిలో కలెక్టరేట్లో రెవెన్యూ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ (ఇంజనీరింగ్) డి పి ఓ, మున్సిపాలిటీలు, వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్, వ్యవసాయ, ఉద్యాన, నీటిపారుదల శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు/సమాచారం తెలియజేయడానికి (ఇంటిగ్రేటెడ్) సమీకృత కంట్రోల్ రూమ్ (నం.08455-272233/276155)ను ఏర్పాటు చేశామని, ఆయా శాఖల సిబ్బంది 24 గంటలు మూడు షిఫ్టులలో అందుబాటులో ఉంటారని తెలిపారు.

అదేవిధంగా ఆయా శాఖలుడివిజన్ స్థాయిలో సమీకృత కంట్రోల్ రూం ను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

జిల్లా మండల కేంద్రాల్లో ఆయా అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. ఏదేని సమస్య ఉన్నట్టఐతే తగు చర్యలు చేపట్టాలని, జిల్లా స్థాయి అధికారులకు, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ కు సమాచారం అందజేయాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు, రాజర్షి షా, వీరారెడ్డి, డిఆర్ఓ రాధికా రమణి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, నీటిపారుదల శాఖ ఎస్ ఈ మురళీధర్, వివిధ శాఖల జిల్లా అధికారులు,డివిజన్ అధికారులు,మండల తాసిల్దార్ లు, ఎంపీడీవోలు, , తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై దృష్టి సారించాలి- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డి,జూలై 12 (నేటి నిజం ప్రతినిధి)జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ఆయా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పేర్కొన్నారు.

మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులతో ప్రభుత్వ ఫ్లాగ్షిప్ ప్రోగ్రామ్స్ కు సంబంధించి పురోగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అన్ని విషయాలపై ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. క్రమం తప్పకుండా తడి పొడి చెత్తను వేరుచేసి సెగ్రిగేషన్ చేయడంతో పాటు కంపోస్ట్ ఎరువు తయారు కావాలన్నారు. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగాలని సూచించారు.

డంపింగ్ యార్డ్ లన్నింటికి బయో ఫెన్సింగ్ చేయాలని, సెగ్రిగేషన్ షెడ్డులు, వైకుంఠధామాలు వినియోగం లోకి రావాలని సూచించారు.

వైకుంఠ దామాలలో వైకుంఠ రథం,బాడీ ఫ్రీజర్ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

తెలంగాణ క్రీడా ప్రాంగణాలు త్వరిత గతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాలు పడుతున్నందున అన్ని గ్రామ పంచాయతీలలో వీలైనంత ఎక్కువ మొత్తంలో మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలన్నారు.

స్వయం సహాయక సంఘాల కు అందిస్తున్న బ్యాంకు లింకేజీ రుణాలు లక్ష్యం మేరకు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలనిమెప్మా పి డి, డి ఆర్ డి ఓ లకు సూచించారు.

మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టిన ఆయా పాఠశాలల పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని డీఈఓ కు సూచించారు.

రైతు వేదికలలో రైతులకు శిక్షణలు నిర్వహించాలని, మండలం భారీగా రైతులకు అందించిన పంట రుణాల నివేదికను అందజేయాలని వ్యవసాయ శాఖ అధికారికి సూచించారు.జిల్లాలో వంద శాతం ప్రసవాలు ప్రభుత్వాసుపత్రులలో జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని డి ఎం అండ్ హెచ్ ఓ కు సూచించారు. పీహెచ్సీ లలో పసవాలు పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు.

దళిత బంధు, అంగన్వాడి పిల్లల పౌష్టికాహారం తదితర అంశాలపై ఆయా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు.

ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, డిఆర్ఓ రాధికారమని, డిపిఓ సురేష్ మోహన్, డీఈవో రాజేష్, వ్యవసాయ శాఖ జేడి నరసింహారావు, పశు సంవర్ధక శాఖ ఏడి వసంతకుమారి, ఉద్యాన శాఖ అధికారి సునీత, సంక్షేమ శాఖల అధికారులు అఖిలేష్ రెడ్డి, జగదీష్, ఫిరంగి, పద్మావతి, మెప్మా పీడీ గీత, డి ఎం అండ్ హెచ్ ఓ గాయత్రి దేవి, సివిల్ సప్లై డి ఎం. సుగుణ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు అప్రమత్తంగా ఉండండి.. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

కరీంనగర్ , జులై 12:భారీ వర్షాలతో రోడ్లపై నుండి వరద నీరు ప్రవహిస్తుందని వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రంగంపల్లి వద్ద రాజీవ్ రహదారి పైనుండి ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వర్షం నీటిని పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు అత్యవసరం ఉంటేనే బయటికి రావాలని, లేకపోతే ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని అన్నారు.

పెద్దపల్లి నియోజకవర్గంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది 24 గంటల పాటు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే వెంట ఏసిపి సారంగపాణి సిఐలు అనిల్ కుమార్, ప్రదీప్ కుమార్, మునిసిపల్ కమిషనర్ తిరుపతి,ఎస్ఐ రాజేష్ తో పాటు సిబ్బంది ఉన్నారు.

ద్రౌపది ముర్ముని రాష్ట్రపతిగా గెలిపిద్దాం-సీఎం జగన్

అమరావతి, జులై 12: ఏపీలో ఎన్డీఏ రాష్ట్రపతి అభ్యర్థి ద్రౌపది ముర్ము పర్యటిస్తున్నారు. ఈ మేరకు సీఎం జగన్ తో ఆమె భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ముర్మును సన్మానించారు సీఎం జగన్..ముర్ము వెంట కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా ఉన్నారు. అనంతరం సీఎం జగన్ మాట్లాడుతూ ద్రౌపది ముర్మని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తొలిసారి గిరిజన మహిళ రాష్ట్రపతి కాబోతున్నారన్నారు. సామాజిక న్యాయాన్ని చేతల్లో చూపించిన ప్రభుత్వం మనది అని అన్నారు జగన్. అందులో భాగంగానే మరో అడుగు ముందుకు వేస్తూ ముర్మని రాష్ట్రపతిగా ఎన్నుకోవాలని తెలిపారు. వైసీపీ ఎంపీలు..ఎమ్మెల్యేలతో ద్రౌపది ముర్ము భేటీ అయ్యారు. ఈ మేరకు మంగళగిరిలోని కన్వెన్షన్ సెంటర్ లో సమావేశం అయ్యారు.

లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మంత్రి సత్యవతి

మహబూబాబాద్, జులై 12 (నేటినిజం ప్రతినిధి): జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాలోని అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని గిరిజన సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ వర్ష ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయనిచెరువులు, కుంటలు నిండిపో యాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1622 చెరువుల గాను 1400 చెరువులు పూర్తిగా నిండి పోయాయి. 214 చెరువులు మత్తడులు పోస్తున్నాయని మంత్రి వివరాలు వెల్లడించారు. జిల్లాలోని మున్నేరు, ఆకేరు, పాలేరు,వట్టివాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

ఎక్కడ ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగలేదని మంత్రి స్పష్టం చేశారు.

ప్రజలు వాగులు, వంకలు, నీటి ప్రవాహాన్ని దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు.

విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు అవసరమయ్యే మందులు, టాబ్లెట్స్, ఇంజెక్షన్ లు అందుబాటులో ఉంచుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు.

ప్రసవ మహిళలు, కిడ్నీ పేషెంట్లను జిల్లా కేంద్రంలోని దవాఖానలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలో శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లలో ఉన్న వారిని పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేశాం అని, పునరవాసా కేంద్రంలో ఆహారం ,తాగునీటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. అత్యవసర సేవల కోసం హెల్ప్ లైన్ నెంబర్లను ఏర్పాటు చేశామని ప్రజలు దాన్ని సద్వినియోగించుకొవాలని మంత్రి కోరారు.

వారెంట్లు సమన్ల విభాగం పోలీసులకు శిక్షణ

కరీంనగర్ , జులై 12: (నేటినిజం ప్రతినిధి): సమన్లు వారెంట్ల విభాగానికి చెందిన పోలీసులకు మంగళవారం నాడు శిక్షణ కార్యక్రమం కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలో జరిగింది.

ఈ సందర్భంగా వివిధ విభాగాల పర్యవేక్షణ ప్రత్యేక అధికారి ఏసిపి పి కాశయ్య, తిమ్మాపూర్ ఇన్స్పెక్టర్ కె శశిధర్ రెడ్డి మాట్లాడుతూ వారెంట్లు సమన్లు వేగవంతంగా అమలు చేయాలన్నారు. వారెంట్ల అమలు ద్వారా నిందితులు శిక్షంపబడుతారన్నారు. వారెంట్ల అమలు కోసం పగడ్బందీ వ్యూహంతో ముందుకు సాగాలన్నారు ఈ బృందాలోని పోలీసులు ప్రత్యేక సమాచార వ్యవస్థను ఏర్పాటు ఏర్పాటు చేసుకొని ఇతర రాష్ట్రాలకు సైతం వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలన్నారు వారెంట్ల అమలు ద్వారానే పెండింగ్ కేసులు పరిష్కారం అవుతాయని విషయాన్ని గుర్తించాలని చెప్పారు గతంలో కరుడుగట్టిన నేరస్థులను పట్టుకున్న సందర్భాల్లో వారెంట్లను అమలు చేసేందుకు ప్రదర్శించిన వ్యూహాలను మననం చేసుకోవాలని తెలిపారు ఒక ఛాలెంజ్ గా తీసుకొని ముందుకు సాగడం ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు ఉత్సాహంతో ముందుకు సాయి వారెంట్లను అమలు చేస్తూ సమర్థతను చాటుకోవాలని చెప్పారు

వర్షాకాలానికి ముందుగానే చిన్నారులకు ఫ్లూ వ్యాక్సిన్ అందించాలని సూచిస్తోన్న నిపుణులు

డాక్టర్ విక్రమ్ కుమార్, పూర్వ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్, హెచ్ఓడీ , పీడియాట్రిక్స్, రంగరాయ మెడికల్‌కాలేజీ , కాకినాడ

హైదరాబాద్, జులై 12: ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ (ఐఏపీ) మరియు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ)లు ఆరు నెలల నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు వార్షిక ఇన్ఫ్లూయెంజా/ఫ్లూ వ్యాక్సినేషన్‌ను ఇవ్వాల్సిందిగా సూచిస్తున్నాయి. సంవత్సరమంతటా పిల్లలు ఫ్లూ బారిన పడేందుకు ఎక్కువ అవకాశాలున్నాయి. మరీముఖ్యంగా వర్షాకాలంతో పాటుగా శీతాకాలంలో ఈ అవకాశాలు మరింత ఎక్కువగా ఉంటాయి. వ్యాక్సిన్ తీసుకున్న తరువాత రెండు వారాలకు గానీ వారిలో యాంటీబాడీలు అభివృద్ధి కావు. ఈ కారణంగానే వర్షాకాలం లేదంటే శీతాకాలం ప్రారంభం కావడానికి కనీసం 2 నుంచి 4 వారాల లోపుగా వారికి వ్యాక్సిన్ అందించాలి. ఐదేళ్ల లోపు చిన్నారులు ఫ్లూ వల్ల ఎదురయ్యే సమస్యల బారిన పడేందుకు ఎక్కువ అవకాశాలున్నాయి. అంతేకాదు, తమ ఇన్‌ఫెక్షన్‌ను ఇతరులకు సైతం వ్యాప్తి చేసే అవకాశాలూ అధికంగానే ఉన్నాయి.వార్షిక ఫ్లూ వ్యాక్సిన్ ఆవశ్యకత గురించి శ్రీ దివ్య హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ విక్రమ్ కుమార్, పూర్వ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్, హెచ్ఓడీ , పీడియాట్రిక్స్, రంగరాయ మెడికల్‌కాలేజీ , కాకినాడ మాట్లాడుతూ " ఓ వైరల్ ఇన్‌ఫెక్షన్ ఫ్లూ. సీజన్ మారినప్పుడల్లా ఇది ఎక్కువగా వచ్చే అవకాశాలున్నాయి. ఉదాహరణకు వర్షాకాలంలో మనం ఈ ఇన్‌ఫెక్షన్ మరింతగా పెరుగుతుండటం చూస్తుంటాం. అన్ని వయసుల ప్రజలూ ఇన్‌ఫెక్షన్ బారిన పడుతుంటారు. మరీ ముఖ్యంగా ఆరు నెలల నుంచి ఐదేళ్ల లోపు పిల్లలు మరింతగా ఈ ఫ్లూ బారిన పడేందుకు అవకాశాలున్నాయి. వారికి తగిన రక్షణ అందించేందుకు ప్రతి సంవత్సరం ఇన్‌ఫ్లూయెంజా వ్యాక్సిన్ అందించడం అత్యంత కీలకం. వర్షాకాలానికి ముందుగానే ఈ వ్యాక్సిన్ అందించడం వల్ల వారు ఫ్లూ బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయి" అని అన్నారు. ఇన్‌ఫ్లూయెంజా వైరస్ కారణంగా ఈ ఫ్లూ వస్తుంది. ఇది ముక్కు, గొంతు, ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతుంది. సాధారణ లక్షణాలలో జ్వరం (ప్రతి ఒక్కరూ జ్వరం పొందాలని ఏమీ లేదు), దగ్గు, చలి, గొంతు నొప్పి , కండరాల నొప్పి, తలనొప్పి, అలసట ఉంటాయి. ఈ వైరస్ అతి సులభంగా జబ్బు పడిన వ్యక్తుల నుంచి ఆరోగ్యవంతమైన వ్యక్తులకు తాకవచ్చు. జబ్బుపడిన వ్యక్తులు మాట్లాడినా, తుమ్మినా, దగ్గినా వెలువడే తుంపరలు వైరస్ ను కలిగి ఆరోగ్యవంతమైన వ్యక్తులపై ప్రభావం చూపుతాయి. అలాగే ఉపరితలాలపై పడి వాటిని ఇతరులు తాకినా సరే ఫ్లూ బారిన పడేందుకు అవకాశాలున్నాయి. చాలామంది కొన్ని రోజులు లేదా వారాలలో కోలుకుంటారు . కానీ ఐదేళ్ల లోపు పిల్లలు మరీ ముఖ్యంగా రెండేళ్లలోపు చిన్నారులు, అందునా దీర్ఘకాలపు ఆరోగ్య సమస్యలు కలిగిన పిల్లలు తీవ్ర అనారోగ్యం బారిన పడేందుకు అవకాశాలు ఉన్నాయి. వారు హాస్పిటల్‌లో చేరాల్సిన అవసరమూ రావొచ్చు. ఫ్లూ సమస్యలలో డీహైడ్రేషన్ మరియు న్యుమోనియా భాగంగా ఉంటాయి.ప్రస్తుతం నాలుగు రకాల ఇన్‌ఫ్లూయెంజా వైరస్‌లు ఉన్నాయి. ఇవి స్థిరంగా మారుతుంటాయి. అందువల్ల ఇన్‌ఫ్లూయెంజా వ్యాక్సిన్‌ను ప్రతి సంవత్సరం సమీక్షించాల్సి ఉంది. అలాగే దీనిని ఏ వైరస్ వ్యాధి కారణమవుతుందో గమనించి మార్చడమూ జరుగుతుంది. ఈ కారణం చేతనే, వ్యాక్సిన్ వల్ల రక్షణ కాలంతో పాటుగా క్షీణిస్తుంటుంది. సంవత్సరానికి ఒక్కమారు పిల్లలకు వ్యాక్సిన్ వేయించడం సూచించడమైనది.ఇన్‌ఫ్లూయెంజా సమస్యల బారిన పడేందుకు అధిక అవకాశాలు కలిగిన ఐదేళ్ల దాటిన పిల్లలకు కూడా ప్రతి సంవత్సరం వ్యాక్సిన్ వేయించవలసినదిగా ఐఏపీ సూచిస్తోంది. ఈ వ్యాధి గురించి మరింతగా తెలుసుకునేందుకు, వ్యాక్సిన్ ద్వారా ఇన్‌ఫ్లూయెంజా నివారించుకునేందుకు తల్లిదండ్రులు తమ పీడియాట్రిషియన్‌తో తప్పనిసరిగా మాట్లాడాలి.

మహీంద్రా యూనివర్సిటీ బీటెక్‌లో ప్రవేశాలను ప్రకటించింది.

హైదరాబాద్, జులై 12:భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మల్టీడిసిప్లినరీ విద్యా సంస్థలలో ఒకటైన ఎకోల్ సెంట్రల్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్, మహీంద్రా యూనివర్సిటీ హైదరాబాద్, తన బి.టెక్‌లో అడ్మిషన్లను ప్రకటించింది. 12 విభాగాల్లో స్పెషలైజేషన్‌తో కూడిన ప్రోగ్రామ్‌లు.2022-23 విద్యా సంవత్సరానికి 4-సంవత్సరాల పూర్తి రెసిడెన్షియల్ ప్రోగ్రామ్‌లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ , ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ ఇంజనీరింగ్ , కంప్యూటేషన్ ఉ మ్యాథమెటిక్స్ , మెకానికల్ ఇంజనీరింగ్ స్పెషలైజేషన్‌లు ఉన్నాయి. మెకాట్రానిక్స్ సివిల్ ఇంజనీరింగ్ మరియు నానో టెక్నాలజీ విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం ఎలక్ట్రానిక్స్ ఉ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ బయోటెక్నాలజీ మరియు కంప్యూటేషనల్ బయాలజీ మరియు కంప్యూటేషనల్ మీడియా లలో 4 కొత్త స్పెషలైజేషన్లను కూడా ప్రవేశపెట్టింది. 2022-23 బ్యాచ్ కోసం ప్రతిపాదిత తీసుకోవడం 780, ప్రారంభ రౌండ్ అడ్మిషన్ల కోసం దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ జూలై 15, 2022.మొదలైన కొత్త-యుగం అంతరాయం కలిగించే సాంకేతికతలు ఇంజనీరింగ్ మరియు సాంకేతికత యొక్క భవిష్యత్తును పునర్నిర్వచించాయి. అన్ని బిటెక్ స్పెషలైజేషన్‌లు వ్యవస్థాపక ప్రాజెక్ట్‌ల ద్వారా వాస్తవ ప్రపంచ అనుభవంతో విద్యాపరమైన అభ్యాసాన్ని సమతుల్యం చేస్తాయి. సమ్మిళిత మరియు స్థిరమైన వృద్ధి మరియు పురోగతిని ప్రారంభించే ఆవిష్కరణలను నడపడానికి నేటి సంక్లిష్ట సమస్యలను పరిష్కరించగల బహుళ-నైపుణ్యం కలిగిన నాయకులకు శిక్షణ ఇవ్వాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ సంవత్సరం మేము మూడు కొత్త కోర్సులను ప్రవేశపెట్టాము, అవి వాటి స్వభావం మరియు నేటి ఔచిత్యం కారణంగా బాగా ప్రాచుర్యం పొందుతున్నాయి. అని మహీంద్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మేదూరి అన్నారుఇంటర్ డిసిప్లినరీ అకడమిక్ ఎక్సలెన్స్‌పై దృష్టి సారించి, సామాజిక శాస్త్రాలు, ఉదార ??కళలు, నీతిశాస్త్రం, నిర్వహణ మరియు తత్వశాస్త్రం మరియు డిజైన్ ఆలోచనలతో సైన్స్ మరియు టెక్నాలజీ అధ్యయనాన్ని ఏకీకృతం చేయడానికి పాఠ్యాంశాలు రూపొందించబడ్డాయి. అన్ని ప్రోగ్రామ్‌లు 100% రెసిడెన్షియ్, ఇంటర్న్‌షిప్‌లతో అంతర్జాతీయ ఇమ్మర్షన్ ప్రోగ్రామ్‌ను కలిగి ఉంటాయి. "అనువైన పాఠ్యప్రణాళిక రూపకల్పనతో పరిశోధన-ఆధారిత అభ్యాసం విద్యార్థులు ఉత్తమమైన వాటిని పొందడంలో సహాయపడుతుంది, అంటే విద్యావేత్తలు మరియు వ్యవస్థాపక ప్రాజెక్ట్‌లు. అనుభవపూర్వక అభ్యాసంతో పాటు ఎంపిక యొక్క ప్రత్యేకత విద్యార్థులకు నిర్వాహక మరియు వ్యవస్థాపక మనస్తత్వాన్ని పెంపొందించడానికి సహాయపడుతుంది" అని డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ అకడమిక్స్ ప్రొఫెసర్ బిష్ణు పి పాల్ అన్నారు. తదుపరి సమాచారం కొరకు https://admission.mahindrauniversity.edu.in/

కామారెడ్డిలో విద్యుత్‌షాక్‌తో నలుగురు మృతి.. రూ. 3 లక్షల చొప్పున సీఎం కేసీఆర్ ఆర్థిక సాయం

హైదరాబాద్, జులై 12: కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీడీ వర్కర్స్ కాలనీలో విద్యుత్ షాక్‌తో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందిన ఘటన పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను సీఎం కేసీఆర్, మంత్రి ప్రశాంత్ రెడ్డి.. అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్న హైమద్ (35),అతని భార్య పర్వీన్(30), కుమారుడు అద్నాన్ (4), కూతురు మాహిమ్(6)ల మృతి చాలా బాధాకరం అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కామారెడ్డి ఆస్పత్రి వద్ద మృతుల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పరామర్శించారు.

మృతులకు ఒక్కొక్కరికి రూ. 3 లక్షల చొప్పున సీఎం కేసీఆర్ ఆర్థిక సాయం ప్రకటించారని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వెల్లడించారు. ఒకే కుటుంబంలో నలుగురు చనిపోయిన వార్త విని.. కేసీఆర్ చలించిపోయారని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా క్షేత్ర స్థాయిలో అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. విషయం తెలుసుకున్న వెంటనే మానవతా దృక్పథంతో మృతులకు రూ. 3 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించిన ముఖ్యమంత్రికి మంత్రి వేముల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కేంద్రం ఆదేశించినా తగ్గని వంటనూనె ధరలు..!

న్యూఢిల్లీ, జులై 12: కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా వంటనూనె ధరలు మాత్రం తగ్గడం లేదు. మూడు ప్రధాన ఎడిబుల్ ఆయిల్ అసోసియేసన్లకు కేంద్రం ఇటీవల లేఖలు రాసింది. ఇందులో వెంటనే ధరలను తగ్గించడంతో పాటు ఈ విషయాన్ని ఆహార, ప్రజాపంపిణీ శాఖకు ఎప్పటికప్పుడు తెలుపాలని సూచించింది. సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, వెజిటబుల్ ఆయిల్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, సోయాబీన్ ప్రాసెసర్స్ అసోసియేషన్‌లకు రాసిన లేఖలో ప్రపంచవ్యాప్తంగా ఎడిబుల్ ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టాయని పేర్కొంది.

ఈ పరిస్థితిలో ఆయా అసోసియేషన్లు తమ సభ్యులతో మాట్లాడి లీటర్‌కు కనీసం రూ.15 వరకు తగ్గించాలని కోరింది. వారంలో ధరలు తగ్గించాలంటూ ఈ నెల 6న కంపెనీలను ఆదేశించింది. అయితే, ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన ఐదు రోజులుగడుస్తున్నా పలు కంపెనీలు మాత్రం ఇంకా ఎడిబుల్ ఆయిల్ ధరలను తగ్గించలేదు. ఈ కంపెనీల్లో అదానీ విల్మార్, రుచి సోయా, కార్గిల్ అండ్ అలనా ఉన్నాయి. ఇప్పటి వరకు లిబర్టీ, పార్క్ ఆగ్రో, మదర్ డెయిరీ మాత్రమే ధరలను తగ్గించాయి. ఎడిబుల్ ఆయిల్ దిగుమతులపై అధికంగా ఆధారపడడం దీర్ఘకాలంలో దేశ ప్రయోజనాలను దెబ్బతీసే అవకాశం ఉందని రేటింగ్ అండ్ రీసెర్చ్ సంస్థ కేర్ ఎడ్జ్ ఓ నివేదికలో పేర్కొంది.

భారత్ ఇప్పుడు ఆర్థిక వివేకంతో పాటు వ్యూహాత్మకంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపింది. రష్యా-ఉక్రెయిన్ సంక్షోభం కారణంగా ప్రధాన ఎడిబుల్ ఆయిల్ ఎగుమతి దేశాలు పామాయిల్ ఎగుమతిని నిషేధించాయని ఓ నివేదిక పేర్కొంది. ఈ పరిస్థితిలో దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు దేశీయంగా నూనె గింజల ఉత్పత్తిని పెంచాలని సూచించింది. అయితే, దేశంలో నూనెగింజల ఉత్పత్తి పెరుగుతున్నా.. వినియోగించినంత మేరకు ఉత్పత్తి కావడం లేదని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.

గాయపడ్డ బాలుడికి డీఎస్పీ, రూరల్ సీఐ ఆర్థికసాయం

రాజన్న సిరిసిల్ల, జులై 12 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన సాహిత్ అనే బాలుడు స్కూల్ లోఆడుకుంటూప్రమాదవశాత్తు క్రిందపడగా, తీవ్రగాయమై కాలు విరిగింది. వైద్యులు బాలుడుకి శస్త్ర చికిత్స చేయాలని సూచించారు.దీంతో ఎవరైనా దాతలుఆదుకోవాలనికుటుంబసభ్యులు వేడుకున్నారు. విషయం తెలుసుకున్న వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారీ, రూరల్ సీఐ బన్సీలాల్ హన్మాజిపేట్ లోని ఆ బాలుని ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయం చేసి, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

ఆర్డీఎస్ కుడికాల్వ పనులపై తెలంగాణ అభ్యంతరం.. కేఆర్ఎంబీకి ఈఎన్సీ లేఖ

హైదరాబాద్, జులై 12: కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు ఏపీ గవర్నమెంట్‌పై తెలంగాణ ప్రభుత్వం ఫిర్యాదు చేసింది. ఆర్డీఎస్(రాజోలి బండ డైవర్షన్ స్కీమ్) కుడి కాల్వ పనులపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ తెలంగాణ ఈఎన్సీ మురళీధర్.. కేఆర్ఎంబీ చైర్మన్‌కు లేఖ రాశారు. కేఆర్ఎంబీ ఆదేశాలకు విరుద్ధంగా పనులు కొనసాగిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. ఆర్డీఎస్ కుడి కాల్వ పనులు కొనసాగించకుండా ఏపీని నిలువరించాలని కోరారు. ఎలాంటి అనుమతులు లేకున్నప్పటికీ ఏపీ ప్రభుత్వం పనులు కొనసాగిస్తోందని కేఆర్ఎంబీకి లేఖలో గుర్తు చేశారు.

కఆర్ఎంబీ ఆదేశాలను తుంగలో తొక్కుతున్న ఏపీ ప్రభుత్వం

కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) ఆదేశాలను ఏపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతున్నది. బ్రిజేశ్‌కుమార్ తీర్పును అనుసరిస్తూ తుంగభద్ర నదిపై నిజాం కాలంలో కర్ణాటకలో నిర్మించిన ఆర్డీఎస్ ఆనకట్ట (రాజోళీ బండ డైవర్షన్ స్కీం) నుంచి అక్రమంగా కాల్వను ఏర్పాటు చేసుకొని నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం గతేడాది జూన్‌లో చర్యలు చేపట్టింది. కేఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ, కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ, కర్ణాటక ప్రభుత్వాల అనుమతులు లేకుండా ఆర్డీఎస్ కుడి వైపు పనులను వేగంగా పూర్తి చేసింది. బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ కృష్ణానది నుంచి ఏపీకి 4 టీఎంసీల నీటి కేటాయింపులు జరిపింది. బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ నీటి కేటాయింపులు అస్తవ్యస్తంగా చేపట్టిందని ఈ తీర్పును నిలిపివేయాలని తెలంగాణ జలవనరుల శాఖ అధికారులు గతంలోనే కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేశారు. అదీగాక ఆర్డీఎస్ కుడివైపు కెనాల్ పనులు చేపట్టకుండా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. దీంతో కొంతకాలం పనులు నిలిపివేసిన ఏపీ ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా స్ట్రక్చర్ నిర్మాణం పనులు పూర్తి చేసి గేట్లు అమర్చేందుకు కసరత్తు చేస్తున్నది.

రూ.1,985.423 కోట్లతో పనులు

ఏపీ ప్రభుత్వం రూ.1,985.423 కోట్ల వ్యయంతో కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్ట కుడి కాల్వ పనులకు గత ఏడాది శ్రీకారం చుట్టింది. 4 టీఎంసీల నీటిని తరలించేందుకు కాల్వను తవ్వి గ్రావిటీ ద్వారా 40 వేల ఎకరాల ఆయకట్టుతోపాటు 4 లిఫ్టులను ఏర్పాటు చేసి మరో 5 లక్షల ఎకరాల ఆయకట్టుకు అక్రమంగా నీటిని తరలించే కుట్రలు చేస్తున్నది. కర్నూల్ జిల్లాలోని రైతులకు సాగు, తాగునీటిని పుష్కలంగా అందించాలనే లక్ష్యంతో ఏపీ సర్కార్ కుడివైపు కాల్వ పనులు చేపట్టింది. బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పును అడ్డం పెట్టుకొని తుంగభద్ర నది నుంచి నీటిని అక్రమంగా తరలించేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకొన్నది. కొత్త ప్రాజెక్టులు నిర్మిస్తే కేఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ, కేంద్ర ప్రభుత్వంతోపాటు నదినీటి హక్కులు కలిగిన రాష్ట్రాల అనుమతులు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ కుడివైపు కాల్వ నిర్మాణాన్ని ఏపీ ప్రభుత్వం ఏకపక్షంగా చేపట్టగా పనులు తుది దశకు చేరుకొన్నాయి.

అలంపూర్ ఆయకట్టుకు నీటి కటకట..

ఏపీ ప్రభుత్వం ఆర్డీఎస్ ఆనకట్ట వద్ద కుడివైపు చేపట్టిన కాల్వ నిర్మాణంతో తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజక వర్గంలోని ఆర్డీఎస్ ఆయకట్టుకు సాగునీటికి కటకట ఏర్పడనున్నది. ఆర్డీఎస్ ఆనకట్ట నుంచి గ్రావిటీ ద్వారా ఏపీ ప్రభుత్వం సునాయసంగా నీటిని తరలించేందుకు అవకాశం మెండుగా ఉండటంతో ఎడమ కాల్వ (తెలంగాణ ఆయకట్టు)కు నీటి రాక తగ్గుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 87,500 ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉండగా ఏనాడు 35 వేల ఎకరాలకు సాగునీరు అందిన దాఖలాలు లేవని రైతులు పేర్కొంటున్నారు. ఆర్డీఎస్ ఆయకట్టుకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు చేపట్టిన తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం నిరుపయోగంగా మారే అవకాశాలు ఉన్నాయని రైతులు వాపోతున్నారు. ఆర్డీఎస్ కుడివైపు కాల్వ నిర్మాణంతో తుంగభద్ర నది పరీవాహక ప్రాంతంలో వంద గ్రామాలు తాగునీటికి, ఆర్డీఎస్ ఆయకట్టు 87,500 ఎకరాలు, నదితీర ప్రాంత ఆయకట్టు దాదాపు 4 లక్షల ఎకరాలు బీడుగా మారే ప్రమాదం ఉన్నదని రైతులు పేర్కొంటున్నారు.

మానవత్వం చాటుకున్న ఎస్సై మామిడి మహేందర్

-వృద్ధులకు తాత్కాలిక వసతి, నగదు అందజేత

రాజన్న సిరిసిల్ల, జులై 12 (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల ఇల్లంతకుంట మండలం కిష్టారావుపల్లి గ్రామానికి చెందిన జక్కుల సత్తయ్య-లింగవ్వ, కవ్వంపల్లి దుర్గవ్వ-బాలయ్య అనే వృద్ధులకు ఎస్సై మామిడి మహేందర్ అండగా నిలిచారు. ఈ సందర్భంగా వారు నివలించే ఇండ్లు కూలిపోయే పరిస్థితిలో ఉండగా, విషయం తెలుసుకున్న ఎస్సై మామిడి మహేందర్ పోలీసు సిబ్బందితో వెళ్లి ఆ ఇళ్లను పరిశీలించారు. ఇళ్లు కూలిపోయే పరిస్థితి ఉండటం, వారికి సంతానంలేకపోవడంతోచలించిపోయారు. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులను ఎస్సై, సిబ్బంది మధుతో కలిసి భుజాలపై ఎత్తుకుని వెళ్లి తన వాహనంలో తీసుకెళ్ళారు. అనంతరం వెంటనే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో తాత్కాలికంగా కరెంటు ఏర్పాటు చేసి నివాసం కల్పించారు. సొంత ఖర్చుతో నిత్యావసర సరుకులు, కొంత డబ్బులను సాయంగా అందజేశారు. వారికి మంచినీటి సదుపాయం కల్పించారు.

జాతీయ స్థాయి కరాటే పోటీలకు సీఎస్ కెఐ క్రీడాకారుల ఎంపిక

కరీంనగర్ , జులై 12: (నేటినిజం ప్రతినిధి): ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని బిలాస్ పూర్ లో ఛత్తీస్ ఘడ్ ఒలింపిక్ అసోసియేషన్, కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఈ నేల 15,16వ తేదీలలో జరగనున్న జాతీయ స్థాయి కరాటే పోటీలకు జిల్లా కేంద్రం కాంటినెంటల్ షోటోకాన్ కరాటే డో ఇండియా నేషనల్ అకాడెమి నుంచి 7గురు క్రీడాకారులు ఎంపికయ్యారు.

జూనియర్ విభాగంలో కె పావని, క్యాడెట్ విభాగంలో పి శ్రీనిధి, అండర్14 విభాగంలో సీహెచ్ అమృత్వీక, డి భవ్య సాయి, వై సిరి, వై విశ్వక్ సేన్, సీహెచ్ శ్రీవర్షిణిలు కటా, కుమిటి విభాగాలలో పోటీ పడనున్నట్లు సీఎస్కెఐ అకాడమి చీఫ్, కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి అండ్ కరాటే సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ శ్రీనివాస్ తెలిపారు.

వారిని సీఎస్కెఐ చైర్మన్ అండ్ కరాటే సంఘం జిల్లా అధ్యక్షుడు చల్ల హరిశంకర్, సీఎస్కెఐ ప్రధాన కార్యదర్శి మాడుగుల ప్రవీణ్, కోశాధికారి వంగల శ్రీధర్, కరాటే సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ ప్రనన్న కృష్ణా, పెద్ది సందీప్ లు అభినందనలు తెలిపారు.

నేడు శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణిమ వేడుకలు

రాజన్న సిరిసిల్ల, జులై 12 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు సాయి సేవా సంస్థ ట్రస్ట్ వారు తెలిపారు. ఉదయం 5.30 నిమిషాలకు క్షీరాభిషేకము, పుష్పార్చన,10 గంటల నుండి భక్తి సంగీత విభావరి, అన్న ప్రసాద వితరణ, మధ్యాహ్న హారతి కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

లైగర్ సినిమాలో మొదటి ట్రాక్ 'అక్డిపక్డి' పాటకు డాన్స్ చేసిన విజయ్ దేవరకొండ, అనన్య పాండే, ఫ్యాన్స్ కు ఇక పండగే

హైదరాబాద్, జులై 12: ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నవిజయ్ దేవరకొండ మరియు అనన్య పాండే నటించిన లైగర్ సినిమా నుండి మొదటి పాట అక్డిపడి ఈరోజు విడుదల అయ్యింది. ఈ ట్రాక్ తన బీట్స్ తో మిమ్మల్ని కట్టిపడేస్తుంది. విజయ్ దేవరకొండ అందాల నటి అనన్య పాండేతో కలిసి చేసిన ఈ డాన్స్ టాలీవుడ్ మరియు బాలీవుడ్ సంగీతాలు కలగలసిన ఒక అద్భుతమైన సమ్మేళనము.

ఈ పాట గురించి మాట్లాడుతూ విజయ్ దేవరకొండ ఇలా అన్నారు: "2 సంవత్సరాల కృషి తరువాత, ఆ సమయం వచ్చింది, నా మాస్ యాక్షన్ పాన్ ఇండియా మొదటి సినిమా లైగర్ సినిమా చూసేందుకు అందరూ ఎంతో ఉత్సాహంగా ఎదురుచూశారు. నేను హిందీలో నటించడాని హిందీ ప్రేక్షకులు కూడా చూసి ఆనందిస్తారని నాకు సంతోషంగా ఉంది. మా ఈ సినిమా ప్రచారములో భాగంగా మాస్ డాన్స్ అక్డిపడి ని విడుదల చేశాము. అనన్యతో కలిసి ఈ సినిమాలో నటించడం నాకు ఒక పెద్ద విజయం:). నా బృందాన్ని నేను ఎంతో ప్రేమిస్తున్నాను మరియు పూరిగారికి. లైగర్ సినిమా కోసం ఆయన అందించిన కథ ఏ నటుడికైనా ఒక కల మరియు ఇంతపెద్ద సినిమాను సాధ్యం చేసినందుకు నిర్మాతలు చార్మీ, కరణ్ గారికి ఋణపడి ఉంటాను."

ఈ సినిమాలో తన పాత్ర గురించి అడిగినప్పుడు, అనన్య పాడే ఇలా అన్నారు: "ప్రతిభ కలిగిన నటుడు విజయ్ దేవరకొండతో కలిసి నటించడం ఒక అద్భుతమైన అనుభవం. ప్రతి ఒక్క డాన్స్ స్టెప్, ఇంకా ఇద్దరం పోటీ పడి చేయడం నాకు ఎంతో నచ్చింది. అక్డిపడి ఎంత అద్భుతమైనదంటే, ఒకసారి మీరు ఆ పాటకు డాన్స్ చేయడం మొదలుపెడితే, మీరు ఆపలేరు. దీని చిత్రీకరణ ఎంతో సరదాగా సాగిపోయింది. ఈ డాన్స్ చేస్తూ నేను విజయ్ ఆనందించిన విధంగానే ప్రతి ఒక్కరు దీనిని ఆనందిస్తారని ఆశిస్తున్నాను."

దర్శకుడు పూరి జగన్నాథ్ ఇలా అన్నారు: విజయ్ ఒక పక్కా రౌడీగా చేస్తూ కూడా అందంగా కనిపించే తీరు నాకెంతో ఇష్టం అతనిలోని ప్రతిభను వెలికితీసే ఒక పాటను ఈ సినిమాలో చేర్చకు